teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 415 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 28 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## నేడు వరంగల్ పర్యటనకు రానున్న సీఎం రేవంత్ రెడ్డి

### వరంగల్ సమగ్రాభివృద్ధిపై సమీక్ష నిర్వహించనున్న సీఎం



తెలంగాణ బ్యూరో, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం వరంగల్ పర్యటనకు రానున్నారు. వరంగల్ సమగ్రాభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, ఔటర్ రింగ్ రోడ్డు, మామునూరు ఎయిర్‌పోర్టు తదితర అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. వరంగల్ నగరాభివృద్ధికి ప్రణాళికలు రచించాలని ఇప్పటికే రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు డీపీఆర్ లు సిద్ధం చేశారు. ముందుగా పరకాల

మిగతా 2 లో

## కేసీఆర్‌ను గద్దె దించాలనే నా జీవిత లక్ష్యం నెరవేరింది

సీఎం కావాలనే నా ఆకాంక్ష కూడా ఒకేసారి తీరింది

ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి



.. వివరాలు 2లో

## ప్లాట్‌ఫారం టిక్కెట్ ధర తగ్గింపుకు రైల్వేశాఖ నిర్ణయం


ప్లాట్‌ఫారం టిక్కెట్లపై జీఎస్టీని తొలగింపు ఆర్థిక మంత్రి ప్రకటన




.. వివరాలు 2లో

## కరెంటు బిల్లులపై అనుమానాలకు డిస్కం నివృత్తి వెసులుబాటు

డిస్కం వెబ్‌సైట్‌లో ప్రత్యేక క్యాలిక్యులేటర్



.. వివరాలు 2లో




## నీట్ పేపర్ లీక్ కేసులో నిందితుల అరెస్ట్

అదుపులోకి తీసుకున్న సీబీఐ అధికారులు

24 మందికి లీకైన్ పేపర్ ను అందించినట్లు సమాచారం

న్యూ ఢిల్లీ, జూన్ 27 (తీన్మార్ న్యూస్): నీట్ పేపర్ లీక్ కేసులో మొదటిసారి నిందితులను అరెస్ట్ చేసింది సీబీఐ. బీహార్ లోని పాట్నాలో నీట్ పేపర్ లీక్ కేసులో కీలక నిందితుడు మనీష్ ప్రకాష్ తోపాటు మరో నిందితుడు ఆశుతోష్ ను సీబీఐ

మిగతా 2 లో





## జులై 1 నుంచి అమలులోకి రానున్న కొత్త క్రిమినల్ చట్టాలు

పోలీస్ స్టేషన్ జూరిస్డిక్షన్తో సంబంధం లేకుండా జీరో ఎఫ్ఐఆర్

ఎక్కడి నుంచైనా జీరో ఎఫ్ఐఆర్ నమోదుకు అవకాశం

అరెస్టుల వివరాలను పోలీస్ స్టేషన్‌లో ప్రదర్శించాలి

.. వివరాలు 2లో




# ఉమ్మడి వివాదం

### ప్రభుత్వ ఆస్తులపై "తెలుగు" రాష్ట్రాల మధ్య వివాదం

### కొలిక్కిరాని ఉమ్మడి రాజధానిలోని ఆఫీసుల పంపకాలు

వైద్య విధాన పరిషత్ భవనం తమదేనంటున్న ఏపీ

ఏపీకి ఎలాంటి హక్కు లేదంటూ తెలంగాణ గట్టిగానే ఎదురుదాడి



హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): జూన్ 2వ తేదీతో ఉమ్మడి రాజధాని అంకం ముగిసింది. జాబితా ప్రకారం లేక్ వ్యూ గెస్ట్ హౌస్, మాసబ్ ట్యాంక్ లోని సీఐడీ భవనం, ఆదర్శ్ నగర్ లోని హెర్మిటేజ్ బిల్డింగ్ ఏపీ ఆధీనంలోనే ఉన్నాయి. ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో పలు ఆఫీసులు ఏపీకి తరలిపోయాయి. వీటిని స్వాధీనం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అంతకు ముందే సమావేశం పెట్టి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన జాబితా సిద్ధమైంది. సీఎం ఆమోదముద్ర తర్వాత ఏపీకి పంపే అవకాశం ఉంది. ఇదే తరుణంలో రెండు రోజుల క్రితం కొత్త వివాదం తెరమీదకు వచ్చింది. ఏపీ పునర్విభజన

మిగతా 2 లో




## నేడు పదో తరగతి సప్లిమెంటరీ ఫలితాలు

### ప్రకటన విడుదల చేసిన ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు

విద్యార్థులకు విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు శుక్రవారం పదో తరగతి సప్లిమెంటరీ ఫలితాలు విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మధ్యాహ్నం 3 గంటలకు ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు విడుదల చేయనున్నారు.

హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ bse.telangana.gov.inలో చూసుకోవచ్చని వారు తెలిపారు. వార్షిక పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించారు. అదేవిధంగా పదో తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో మొత్తం 91.31 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 93.23 శాతం బాలికలు, 89.42 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించారు. 3,927 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత కాగా ఆరు పాఠశాలల్లో జీరో శాతం ఉత్తీర్ణత నమోదైంది.



2

## అధికారులతో మంత్రులు కొండా సురేఖ, మంత్రి సీతక్క సమీక్ష

సీఎం టూర్ వేళ తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు

## ఆరు నెలల్లో అన్నీ తారుమారవుతాయి

పరేషాన్ కావద్దని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచనలు



.. వివరాలు 2లో

## 2లక్షల ఉద్యోగాల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

### యువతకు మద్దతుగా బీఆర్ఎస్ ప్రత్యక్ష పోరాటాలకు దిగుతుంది

### జాబ్ క్యాలెండర్ విడుదలపై కేటీఆర్ సంచలన వాఖ్యలు

జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని లేకుంటే తెలంగాణ యువతకు మద్దతుగా బీఆర్ఎస్ ప్రత్యక్ష పోరాటాలకు దిగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.



హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): ఏ నిరుద్యోగులైతే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారో అదే నిరుద్యోగులు మళ్లీ కథానాయకులుగా మారి మీమీద తిరగబడే రోజు వస్తుందన్నారు. ప్రతిపక్షంలో ఉండగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులను మోసం చేసిందని, మెగా డీఎస్సీ అని



## మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యత

ఫస్ట్‌ఫేజ్‌లో 85,313 ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్లకు సబ్సిడీకి నిర్ణయం

స్టేట్ లెవెల్ యాక్షన్ కమిటీ ఆమోదం

జిల్లాల వారీగా, పంటల వారీగా లక్ష్యాల కేటాయింపు



తెలంగాణ బ్యూరో, జూన్ 27 (తీన్మార్ న్యూస్): మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో అనేక మంది రైతులు ఇబ్బందులు పడ్డారు. నిధులివ్వకపవడంతో పండ్ల, కూరగాయల తోటలకు డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలనుకున్న వారికి నిరాశే ఎదురైంది. అప్పట్లో నీటి వసతి తక్కువగా ఉన్న వేల మంది రైతులు డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టం ద్వారా పండ్ల తోటలు, కూరగాయ

మిగతా 2 లో

## ప్రతిష్టాత్మక సీతారామ ప్రాజెక్టు మోటార్ల ట్రయల్ రన్ సక్సెస్

### మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా ఓ ఆసక్తికర ట్వీట్



ఖమ్మం, జూన్ 27 (తీన్మార్ న్యూస్): గత కేసీఆర్ ప్రభుత్వంలో 17 వేల కోట్ల అంచనాతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు మోటార్ల ట్రయల్ రన్ సక్సెస్ కావడంతో మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా ఓ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో

మిగతా 2 లో

## రాబోవు మూడు రోజులు రాష్ట్రంలో వానలు

### వెల్లడి చేసిన హైదరాబాద్ వాతావరణ శాఖ



హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో జూన్ 27వ తేదీ గురువారం రోజున అక్కడక్కడ భారీ వర్షాలు కురిసాయి. హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. అదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్,

మిగతా 2 లో

# కేసీఆర్‌ను గద్దె దించాలనే నా జీవిత లక్ష్యం నెరవేరింది

న్యూ ఢిల్లీ, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మరోసారి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ గురువారం మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను అధికారం నుండి గద్దె దించాలనే నా జీవిత లక్ష్యం ఎట్టకేలకు నెరవేరిందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌ను అధికారానికి దూరం చేయడంతో పాటు సీఎం కావాలనే నా ఆకాంక్ష కూడా ఒకేసారి తీరిందని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసమైందని, తెలంగాణను పునర్ నిర్మించడమే ఇప్పుడు నా ముందున్న ఏకైక లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి మనసులో మాట బయటపెట్టారు. కాగా, గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 సీట్లతో స్పష్టమైన విజయం సాధించిన విషయం తెలిసిందే. టీపీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను ధీటుగా ఎదుర్కొని పదేళ్ల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ పవర్‌లోకి రావడంలో విశేషంగా కృషి చేసిన రేవంత్ రెడ్డి కష్టాన్ని గుర్తించిన పార్టీ హై కమాండ్ సీఎం పదవి ఇచ్చి సముచిత గౌరవం ఇచ్చింది.

# ప్లాట్‌ఫారం టిక్కెట్ ధర తగ్గింపుకు రైల్వేశాఖ నిర్ణయం

తెలంగాణ బ్యూరో, జూన్ 27 (తీన్మార్ న్యూస్): భారతీయ రైల్వేలు ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరుస్తుంటాయి. త్వరలో రైల్వేశాఖ ప్రయాణికులకు శుభవార్త చెప్పనుంది. ఇది ప్రయాణికులకు ఉపశమనం కలిగించనుంది. ప్లాట్‌ఫారం టిక్కెట్ ధరను తగ్గించాలని రైల్వేశాఖ నిర్ణయించింది. రైల్వే స్టేషన్ లోనికి వెళ్లాలంటే ఎవరైనా సరే ప్లాట్ ఫారం టిక్కెట్ తీసుకోవాల్సి ఉంటుంది. రైలు ప్రయాణానికి వెళ్లేవారు టిక్కెట్ తీసుకుంటారు కాబట్టి వారు ప్రత్యేకంగా ప్లాట్‌ఫారం టిక్కెట్ తీసుకోనవసరం లేదు. అయితే ఎవరినైనా రైలు నుంచి రిసీవ్ చేసుకునేందుకు రైల్వే స్టేషన్ లోపలకి వెళ్లేవారు తప్పనిసరిగా ప్లాట్‌ఫారం టిక్కెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ప్లాట్‌ఫారం టిక్కెట్ లేకుండా ఎవరైనా స్టేషన్‌లోపలికి ప్రవేశిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటారు. ఎందుకంటే ప్లాట్‌ఫారం టిక్కెట్ కూడా రైల్వేకు ఆదాయాన్ని సమకూర్చే మార్గాలలో ఒకటి. ప్రస్తుతం ప్లాట్‌ఫారం టికెట్ ధర రూ.10. అయితే జూన్ 22న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ప్లాట్‌ఫారం టిక్కెట్లపై జీఎస్టీని తొలగిస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ప్లాట్‌ఫారం టికెట్‌తో పాటు రిటైరింగ్ రూమ్, బ్యాటరీతో నడిచే కారు ఇతర సేవల రుసుము నుంచి కూడా జీఎస్టీని తొలగించారు. దీంతో ఇప్పటి వరకూ 5 శాతం ఉన్న జీఎస్టీ భారం ప్రయాణికులకు తగ్గనుంది. ఫలితంగా ప్లాట్‌ఫారం టిక్కెట్ ధర రూ. 10 నుంచి రూ. 9కి చేరనుంది.

# కరెంటు బిల్లులపై అనుమానాలకు డిస్కం నివృత్తి వెసులుబాటు

తెలంగాణ బ్యూరో, జూన్ 27 (తీన్మార్ న్యూస్): మీ కరెంటు బిల్లు కరెక్ట్‌గానే వస్తుందా.. బిల్లింగ్ లేట్ అయిందని బిల్లు ఎక్కువ వచ్చిందని అనుమానాలు ఉన్నాయా.. ఇలాంటి అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి డిస్కం వెబ్‌సైట్‌లో ప్రత్యేక క్యాలిక్యులేటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. డొమెస్టిక్ కస్టమర్స్ కరెంటు వాడకం బిల్లు చెక్ చేసుకునేందుకు సదరన్‌డిస్కం వెబ్‌సైట్%ప్త్రజూం:7/స్త్రంశీబ్ప్రవతీఅజూశీషవతీ.శీతీస్త్ర%/ లో ఎనర్జీ చార్జెస్ క్యాలిక్యులేటర్ ఫర్ డొమెస్టిక్ సర్వీస్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ క్యాలిక్యులేటర్ లో తమ బిల్లులో పొందుపరిచిన రీడింగ్ తీసిన తేదీలు, మీటర్ రీడింగ్ వివరాలు నమోదు చేస్తే బిల్లింగ్ రోజులు, టారిఫ్ వివరాలతో సహా బిల్లు వస్తుంది. దీన్ని చూసి మీ అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చని సదరన్ డిస్కం సీఎండీ ముషారఫ్ వెల్లడించారు. రాష్ట్రంలోని రెండు పంపిణీ సంస్థల టారిఫ్ ఒకేలా ఉంటుందని, నార్తర్న్ డిస్కం వినియోగదారులకు సైతం ఈ క్యాలిక్యులేటర్‌ఉపయోగపడుతుందన్నారు.

# నీట్ పేపర్ లీక్ కేసులో నిందితుల అరెస్ట్



మొదటి పేజీ తరువాయి

అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సీబీఐ చెప్పిన వివరాల ప్రకారం మనీస్ ప్రకాష్ విద్యార్థులను తన కారులో తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దాదాపు 24 మంది విద్యార్థులకు లీకైన్ పేపర్ ను అందించినట్లు తెలుస్తోంది. ఈ పేపర్ ను ప్రిపేర్ అయ్యేందుకు ఖాళీ ఉన్న స్కూళ్లను వినియోగిం చుకున్నట్లు అనుమానిస్తున్నారు. ఆశుతోష్ విద్యార్థులకు వసతి కల్పించారు. గురువారం మనీష్ ప్రకాష్, ఆశుతోష్ లను విచారణకు పిలిచిన సీబీఐ అధికారులు. విచారణ అనంతరం వారిని అరెస్ట్ చేశారు. నీట్ పేపర్ లీక్ ఘటనలో మొత్తం ఆరు ఎఫ్ ఐఆర్ ను నమోదు చేసింది సీబీఐ. సీబీఐ అరెస్ట్ కు ముందు బీహార్, మహారాష్ట్ర, ఢిల్లీలో కూడా కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరీక్షకు ఒక రోజు ముందు తాను, మరికొంత మంది కలిసి ఎగ్జామ్ పేపర్ లీక్ అయినట్లు తెలుస్తోంది. మే 5న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ యూజీ మెడికల్ కోర్సులకు ఎగ్జామ్ కండక్ట్ చేసింది. దాదాపు24 లక్షల మంది విద్యార్థులు నీట్ యూపీ 2024 పరీక్షకు హాజర య్యారు. అయితే ఫలితాలను షెడ్యూల్ కంటే 10 రోజుల ముందే జూన్ 4 న ప్రకటించారు. ఈ క్రమంలో నీట్ యూపీ ఎగ్జామ్ పేపర్ లీక్ అయ్యిందని ఆరోపణలతో దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి.

దీంతో 15 మంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలిపారు. దీంతో నిరసనలు మరింత పెరిగాయి. పేపర్ లీక్ విషయం ఎన్టీఏపై సుప్రీంకోర్టుతో సహా కింది కోర్టుల్లో కూడా పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఇది రాజకీయంగా పెద్ద దుమారం రేపింది. నీట్ పేపర్ లీక్ కేసులో ఎన్టీఏ డైరెక్టర్ ను తప్పించారు. సుప్రీంకోర్టులో విచారణ జరుగు తోంది. గురువారం పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము న్యాయమైన విచారణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు.

# 2లక్షల ఉద్యోగాల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

మొదటి పేజీ తరువాయి

చెప్పి దగా డీఎస్సీ చేసిందని దుయ్యబట్టారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు గురువారం హైదరాబాద్ లో కేటీఆర్ ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ గ్రూప్- 2 లో రెండు వేల ఉద్యోగాలు, గ్రూప్-3 లో వేలాదిగా ఉద్యోగాలు పెంచుతామని స్వయంగా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలే చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు సాంకేతిక కారణాలు చెప్పి తప్పించుకోవాలని చూస్తే వదిలిపెట్టమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఈపాటికే 10 నోటిఫికేషన్లు ఇవ్వాల్సిఉండగా వాటిని ఇవ్వకుండా మా హామీలను నీటి మూటలు అని నిరూపించుకున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ 5 వేల పోస్టులతో డీఎస్సీ వేస్తే దాన్ని రద్దు చేసి కేవలం మరో 5 వేల పోస్టులు మాత్రమే కలిపి డీఎస్సీ వేశారని, కేటీఆర్ హయాంలో ఇచ్చిన గ్రూప్ -1 ను రద్దు చేసి వాటికి 60 పోస్టులు అదనంగా కలిపి నోటిఫికేషన్ ఇచ్చారని విమర్శించారు. గ్రూప్-1 మెయిన్స్ కు 1:100 పిలవాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని గతంలో అసెంబ్లీలో భట్టి విక్రమార్క డిమాండ్ చేశారన్నారని గుర్తు చేశారు. పోటీ పరీక్షలు వరుసగా ఉన్నాయని దాని వల్ల అభ్యర్థులు అన్ని పరీక్షలకు ప్రిపేర్ అయ్యేలా గడువు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఉమ్మడి వివాదం



మొదటి పేజీ తరువాయి

చట్టంలోని షెడ్యూల్, 9,10లలో నమోదు చేయని ఆస్తులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెరమీదకు తెచ్చింది. ప్రస్తుతం మొత్తం 12 సంస్థలు, భవనాల్లో ఏపీ వాటా కోరుతోంది. ఇందులో కోఠీలోని వైద్య విధాన పరిషత్ భవనం తమదేనని పట్టుపడుతోంది. ఇది తమ ఆస్తి అని ఏపీ పేర్కొంటోంది. ఈ ఆస్తులపై ఏపీకి ఎలాంటి హక్కు లేదంటూ తెలంగాణ గట్టిగానే ఎదురుదాడి చేసింది. ఈ ఆస్తులన్నీ వేల కోట్ల విలువైనవని కావడంతో ఇరు రాష్ట్రాలు బెట్టుసడలడం లేదని సమాచారం. ఈ మేరకు రెండు రోజుల క్రితం ఏపీ ప్రభుత్వ ఆస్తులపై ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్ హైదరాబాద్‌లో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లేక్ వ్యూ గెస్ట్ హౌస్, మాసబ్ ట్యాంక్‌లోని సీఐడీ భవనం, ఆదర్శనగర్‌లోని హెర్మిటేజ్ బిల్డింగ్‌ను కోరాలని ఏపీ నిర్ణయించినట్లు సమాచారం. వీటి విలువ వేల కోట్లలో ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్‌లోని ఐఏఎస్ అధికారుల భవనాలు సహా 56 ప్రధాన భవనాలు, మరో 590 స్టాఫ్ క్వార్టర్‌లు ఏపీలో ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం ఆడిట్‌లో తేలింది. ఏపీకి కేటాయించిన ఐఏఎస్ అధికారులు బేగంపేటలోని కుందన్‌బాగ్‌లోని 34 క్వార్టర్లలో, బంజారాహిల్స్ ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్లలో 21 మంది, పంజాగుట్ట క్వార్టర్స్‌లో నలుగురు నివాసం ఉంటున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వీటిని ఖాళీ చేశారా.. లేదా.. అన్నది తేలాల్సి ఉంది.

**12 భవనాల సమాచారం**

తొలుత 32 ఆస్తులపై ఏపీ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది. ఇప్పుడు చాలా సంస్థలు పనికిరానివి, మూసివేసినవి ఉన్నాయి. దీంతో తామే 12కి తగ్గించినట్టు ఏపీ అధికారులు చెబుతున్నారు. ఆ 12 సంస్థల్లో గండిపేటలో ఆక్టోపస్ భవనం, భూమి, హాకా భవన్, ఖైరతాబాద్‌లోని ఫార్మసీ కౌన్సిల్, ఎస్టేట్ కార్యాలయ భవనాలు, రెడ్ హిల్స్‌లోని హార్టికల్చర్ భవనం తదితరాలు ఉన్నాయి.

# ఆరు నెలల్లో అన్నీ తారుమారవుతాయి



హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): ఆరు నెలల్లో అన్నీ తారుమారవుతాయి. పరేషాన్ కావద్దు అని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నాయకులతో అన్నారు. ఎవరికీ ఎప్పుడూ ఏదీ తక్కువ చేయలేదని, అయినా కొందరు పార్టీ మారడం బాధాకరమన్నారు. అధికార దాహంతో, స్వార్థంతో పార్టీ వీడుతున్న నాయకులపై సుప్రీంకోర్టుకు వెళ్దామని పేర్కొన్నారు. బుధవారం పార్టీ ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి (ఉప్పల్), మర్రి రాజశేఖర్‌రెడ్డి (మల్కాజి గిరి), కాలేరు వెంకటేశ్ (అంబర్‌పేట), దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి (ఎల్బీ నగర్), చామకూర మల్లారెడ్డి (మేడ్చల్) కేసీఆర్‌ను కలిశారు. పలువురు నగర ఎమ్మెల్యేలు బీఆర్ఎ స్‌ను వీడి కాంగ్రెసలో చేరుతారన్న ఊహాగానాల నేపథ్యంలో ఈ ఐదుగురూ కేసీఆర్‌ను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ముఖ్యంగా బండారి లక్ష్మారెడ్డి పార్టీ మారతారని నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులే చర్చించుకోవడం, చేరడం ఖాయ-మైందని ముహూర్తం కోసం చూస్తున్నారన్న మాటలు కార్యకర్తల నుంచి వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో ఆయన కేసీఆర్‌ను కలవడంతో ఆ ఊహాగానాలకు తెరపడినట్టేనని కొందరు భావిస్తుండగా, మరికొందరు నాయకులు మాత్రం పార్టీ మారే అవకాశాలను కొట్టిపారేయలేమని వాదిస్తున్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్‌ను కలిసి చర్చలు జరిపినప్పుడు మాజీ మంత్రి హరీశ్‌రావు కూడా ఉన్నట్లు సమాచారం. లక్ష్మారెడ్డి వెంట నియోజకవర్గ నాయకులు తరలివెళ్లారు. నాయకులందరూ కేసీఆర్‌తో ఫొటోలు దిగిన అనంతరం అక్కడే భోజనాలు చేశారు. ఆయనను కలిసిన వారిలో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు. వారితో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు దాదాపు ఐదు గంటల పాటు కేసీఆర్ ఫాంహౌసకు వచ్చిన కార్యకర్తలను కలిశారు.

# జులై 1 నుంచి అమలులోకి రానున్న కొత్త క్రిమినల్ చట్టాలు




న్యూ ఢిల్లీ, జూన్ 27 (తీన్మార్ న్యూస్): బ్రిటిష్ కాలం నాటి క్రిమినల్ చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన క్రిమినల్ చట్టాలు జులై 1 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి రానున్నాయి. దీంతో పోలీస్ స్టేషన్ల జూరిస్ డిక్షన్ తో సంబంధం లేకుండా ఇకపై ఎక్కడి నుంచైనా జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు అవకాశం ఉంటుంది. అలాగే పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండా ఆన్ లైన్ లో కూడా ఫిర్యాదు చేసేందుకు వీలు కానుంది.

బ్రిటిష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్ పీసీ), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్(ఐఈఏ)ల స్థానంలో కొత్తగా తెచ్చిన భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియమ్ 2023 బిల్లులను పార్లమెంట్ గత ఏడాది ఆమోదించింది. ఈ చట్టాలు వచ్చే నెల 1 నుంచి అమలులోకి రానున్నాయి.

కొత్త చట్టాల్లోని ఇతర కీలకాంశాలు ఇవే

బాధితులకు వేగంగా, తగిన న్యాయం జరిగేలా చూసేందుకు గాను కొత్త క్రిమినల్ చట్టాల్లో అనేక మార్పులను కేంద్రం ప్రవేశపెట్టింది. కొత్త చట్టాల ప్రకారం సమన్లు కూడా ఎలక్ట్రానిక్ రూపంలో జారీ చేయవచ్చు. దారుణమైన నేరాలు జరిగిన సందర్భాల్లో నేరం జరిగిన ప్రాంతాన్ని తప్పనిసరిగా వీడియో తీయాలి. సాక్ష్యాలు సేకరించే క్రమాన్ని సైతం పూర్తి స్థాయిలో వీడియో చిత్రీకరించాల్సి ఉంటుంది. బాధితులతోపాటు నిందితులకు కూడా ఎఫ్ఐఆర్ కాపీలను ఉచితంగా అందజేయాలి. అరెస్టు సమయాల్లో నిందితులు తమ వాళ్లకు తమ పరిస్థితిని తెలియజేసే అవకాశం కల్పించాలి. అరెస్టుల వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో, జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ప్రదర్శించాలి. చిన్నారులు, మహిళలపై నేరాలను త్వరగా దర్యాప్తు చేయాలి. పిల్లలు, మహిళలపై నేరాల్లో బాధితులకు ఉచిత వైద్యం అందించాలి. కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారించడం కోసం గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేయాలి. మహిళలు, 15 ఏండ్లలోపు పిల్లలు, 60 ఏండ్లు పైబడినవాళ్లు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు పోలీస్ స్టేషన్ కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వీరు నివాసం ఉన్న చోటు నుంచే పోలీసుల సాయం పొందవచ్చు.

# మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి

పంటలు సాగు చేయాలని హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే, గత ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ స్కీంలకు నిధులు ఇవ్వకపోవడంతో సబ్సిడీ స్కీంలు అమలు కాలేదు. దీంతో అప్పటి నుంచి వేల మంది డ్రిప్, స్ప్రింక్లర్‌సబ్సిడీ కోసం ఎదురుచూస్తున్నారు. కానీ, నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ సర్కారు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్(టీజీఎంఐపీ)కు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది.

**రూ. 509 కోట్లతో ప్లాన్**

2024 -25 సంవత్సరానికి లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్, 70,625 ఎకరాల్లో పండ్లు, కూరగాయల తోటలకు సబ్సిడీ ఇచ్చేందుకు సర్కారు నిర్ణయించింది. దీనికోసం రూ.509 కోట్లతో రూపొందించిన యాక్షన్ ప్లాన్‌కు స్టేట్ లెవెల్ యాక్షన్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ఫస్ట్‌ఫేజ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 85,313 ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్లకు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఇందులో అత్యధికంగా 50 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ ఏర్పాటుకు అలాగే పండ్ల తోటలు, కూరగాయ పంటలకు కలిపి 35,313 ఎకరాలకు సబ్సిడీ లభించనుంది. ఈ మేరకు హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ జిల్లాల వారీగా, పంటల వారీగా లక్ష్యాలు నిర్ధేశించింది. ఫస్ట్ ఫేజ్‌లక్ష్యాలు పూర్తయ్యాక సెకండ్ ఫేజ్‌లో యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా మిగతా ఎకరాలకు డ్రిప్, స్ప్రింక్లర్‌ఏర్పాటుకు సబ్సిడీ మంజూరు చేస్తారు.

**ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ**

డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టం ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి ఉన్న రైతులు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి. అప్లికేషన్ పెట్టుకునేప్పుడు ఏ పంట సాగు చేస్తారో చెప్పడంతో పాటు డ్రిప్ కంపెనీని కూడా సెలెక్ట్ చేసుకోవాలి. సదరు కంపెనీ ప్రతినిధులు వచ్చి భూమిని పరిశీలించి సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలుపుతారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం సబ్సిడీ ఉంటుంది.

సబ్సిడీ లభించే పంటలు

ఆయిల్ పామ్‌తో పాటు, పండ్ల తోటల్లో మామిడి, దానిమ్మ, జామ, బొప్పాయి, సపోట, డ్రాగన్ ఫ్రూట్‌తోటల పెంపకానికి కూరగాయల్లో టమాట, వంకాయ, బీర, కాకర తదితర వాటికి డ్రిప్, స్ప్రింక్లర్‌సిస్టం ఏర్పాటు చేసుకునేందుకు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద సబ్సిడీ లభిస్తుంది.

# నేడు వరంగల్ పర్యటనకు రానున్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గం గీసుకొండ మండలం శాయంపేటలోని కాకతీయ మెగా జౌళి టెక్స్‌టైల్ పార్క్ ను ఆయన సందర్శిస్తారు. ఆ తర్వాత హన్మకొండలోని ఓ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం నయీమ్‌నగర్‌లోని నాలా పనులను పరిశీలిస్తారు. ఆ తర్వాత హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించే రివ్యూ మీటింగ్ లో పాల్గొంటారు. ఇదిలా ఉంటే శుక్రవారం వరంగల్, హనుమకొండ జిల్లాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా మంత్రులు, ఎంమ్మెల్యేలు మరియు కలెక్టర్లతో సమావేశం నిర్వహించనున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం సీఎం కు నివేదించనున్న పలు అంశాల పై సమావేశంలో చర్చించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు, భూగర్భ డ్రైనేజీ, రింగ్ రోడ్డు, కాళోజీ కళాక్షేత్రం, మామునూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, హనుమకొండ ఐడీఓసీ కార్యాలయంలో చేపట్టనున్న వనమహోత్సవం, మహిళాశక్తి కార్యక్రమం తదితర అంశాల పై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమాలోచనలు చేశారు.



# అధికారులతో మంత్రులు కొండా సురేఖ, మంత్రి సీతక్క సమీక్షా

వరంగల్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉండటంతో జిల్లా మంత్రి మంత్రి కొండా సురేఖ, మంత్రి సీతక్క గురువారం అధికారులతో సమావేశం నిర్వహించారు. సీఎం టూర్ వేళ తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ కు వస్తున్నారు. సీఎం టూర్ పై ఎమ్మెల్యేలతో కలిసి అధికారులతో రివ్యూ చేశాము. మధ్యాహ్నం 1 వరకు టెక్స్ టైల్ పార్క్ కు చేరుకుని పరిశీలిస్తారు. ఆ తరువాత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సందర్శించి అధికారుల దగ్గర నుంచి వివరాలు తెలుసుకుంటారు. అనంతరం హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ ఉంటుంది అని తెలిపారు. ఇక, రెండో రాజధానిగా చేసే లక్ష్యంగా అభివృద్ధి చేసేలా సీఎం కార్యాచరణ ఉంది. మాస్టర్ ప్లాన్ అంశం చర్చకు వస్తాయి. గతంలో ఉన్న మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలు సొంత ఎజెండాతో చేసింది అని అర్థం అయ్యింది. దాన్ని మార్చాల్సి ఉంది అని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఇక, మూడు నెలల కాలవ్యవధి పెట్టి మాస్టర్ ప్లాన్ తయారీ చేసే అంశం ఉంటుంది అని మంత్రి సురేఖ అన్నారు. స్మార్ట్ సిటి పనుల అంశంపై చర్చించే అవకాశం ఉంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అంశం చర్చిస్తాం అలాగే కేబుల్ కూడా అండర్ గ్రౌండ్ లోనే ఏర్పాటు చేస్తారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం. దాని సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తాము. ఇప్పటి వరకు 8 కిలోమీటర్ల దూరం మాత్రమే చేశారు. ఈ అంశం చర్చకు వస్తుంది. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నీ అతి త్వరలో స్వాధీనం చేసుకొని రోగుల అందుబాటులో తెచ్చే అంశంపై చర్చిస్తాం. ఈ హాస్పిటల్ కేవలం 12 అంతస్తులు మాత్రమే రోగులకు వాడాలి. దీన్ని ఎలా వినియోగించుకోవాలనే అంశాన్ని చర్చించి తుది నిర్ణయం తీసుకుంటాం. మమూనూర్ ఎయిర్ పోర్ట్ అంశం కూడా చర్చకు వస్తుంది. సీఎం దృష్టి తీసుకెళ్ళి ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం జరగుతుంది. రూ. 20 కోట్ల లోన్ నేడు మహిళ శక్తి రుణాల ఇస్తారు. కాళోజీ కళ క్షేత్రం పనుల ఆలస్యం పైనా చర్చిస్తాం. వరంగల్ కార్పొరేషన్ కి కొత్త బిల్డింగ్ ఏర్పాటు ప్రతిపాదనలు చర్చకు వస్తాయని మంత్రి కొండా సురేఖ వెల్లడించారు.

# ప్రతిష్ఠాత్మక సీతారామ ప్రాజెక్టు మోటార్ల ట్రయల్ రన్ సక్సెస్

మొదటి పేజీ తరువాయి

ఏం రాశారంటే.. మరో స్వప్నం సాకారమైన క్షణమిది. కేసీఆర్ గారి మహాసంకల్పం నెరవేరిన రోజిది. 'సీతారామ ప్రాజెక్టు నా గుండెకాయ' అని ఆనాడే ప్రకటించారు నాటి సీఎం కేసీఆర్ గారు. ఖమ్మం నుంచి కరువును శాశ్వతంగా పారదోలే వరప్రదాయినికి ప్రాణం పోశారు కేసీఆర్ గారు. ప్రాజెక్టు పనులను శరవేగంగా పరుగులు పెట్టించారు. పటిష్ట ప్రణాళికను యుద్ధ ప్రాతిపదికన అమలుచేశారు. ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని 10 లక్షల ఎకరాల్లో పచ్చని పంటలకు బంగారు బాటలు వేశారు. ఖమ్మంలోని ప్రతి ఇంచుకు ఇక ఢోకా లేదు. దశాబ్దాలపాటు దగాపడ్డ రైతుకు ఇక చింత లేదు. కాలమైనా కాకపోయినా పరవళ్లు తొక్కుతున్న ఈ గోదావరి జలాలతో ఖమ్మం రైతుల జీవితాల్లో సరికొత్త వెలుగులు వస్తాయని ట్వీట్ చేశారు. కేసీఆర్ గారి కలను సాకారం చేసి ఈ జలవిజయం లో భాగస్వాములైన నీటిపారుదల అధికారులు, సిబ్బందికి అభినందనలు. కష్టపడిన ప్రతిఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు. జై తెలంగాణ, జై సీతారామ ప్రాజెక్టు అని రాసుకొచ్చారు. అయితే ఈ ప్రాజెక్ట్‌తో ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలోని 10 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అధికారులు తెలిపారు. మరోవైపు ఆగస్టు 15 కల్లా ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు.

# రాబోవు మూడు రోజులు రాష్ట్రంలో వానలు

మొదటి పేజీ తరువాయి

జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లాలో అక్కడక్కడ వర్షాలు కురిస్తాయని వెల్లడించింది. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలో ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. వాతావరణ శాఖ అధికారులు. ద్రోణి, ఆవర్తనం కారణంగా రాష్టంలో గురువారం నుంచి మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో పలువురు వాహనదారులు ట్రాఫిక్ జామ్ లో చిక్కుకున్నారు. ఏది ఏమైనా ఈ మూడు రోజులపాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.




తీన్మార్
తెలుగు దినపత్రిక

# వాతావరణ సంక్షోభం

వాతావరణ మార్పు, పర్యావరణ పరిరక్షణ కోసం భారతదేశం స్పష్టమైన రోడ్ మ్యాప్‌తో 21వ శతాబ్దిలోకి పయనిస్తోంది' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) సందర్భంగా ఇచ్చిన సందేశంలో తెలిపారు. 'నేడు భారత దేశం పర్యావరణం, ఆర్థిక వ్యవస్థల మధ్య సంపూర్ణ సంతులనం ఏ విధంగా సాధించాలో అన్న విషయంలో ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచింది' అంటూ గత డిసెంబర్‌లో కాప్ సదస్సులో ప్రసంగిస్తూ చెప్పారు. ఈ విధంగా జాతీయ, అంతర్జాతీయ వేదికల నుండి మన ప్రధాని పర్యావరణ కార్యాచరణలో భారత్ పాత్ర గురించి ఎన్నో గంభీరమైన ప్రసంగాలు చేస్తూ వచ్చారు. అయితే, 2022 ప్రపంచ పర్యావరణ పనితీరు సూచికలో 180 దేశాలలో 180వ స్థానంలో ఉన్నామంటే ఎటువంటి దుర్బలమైన పరిస్థితుల్లో ఉన్నా మో అర్థం అవుతుంది. ఆయన ప్రసంగాలలో నెలకొన్న గాంభీర్యం బడ్జెట్ కేటాయింపులలో, కార్యాచరణలో కనిపించకపోవడమే అందుకు ప్రధాన కారణమని గమనించాలి. చరిత్రలో ఎరుగని భారీ ఉష్ణోగ్రతలను ఢిల్లీ, నాగపూర్ వంటి నగరాలు ప్రస్తుతం చవిచూస్తున్నాయి. పర్వతాలలో అతి పిన్న వయస్సుగల హిమాలయ పర్వతాలు విచ్చలవిడి అభివృద్ధి నమూనాల కారణంగా గతించిపోతున్నాయి. సిక్కిం, ఉత్తరాఖండ్‌లలో సంభవిస్తున్న భారీ వర్షాలతో పలు ప్రాంతాలు కొట్టుకుపోవడం గమనిస్తుంటే పర్యావరణంపై ఎటువంటి విష ప్రభావం చూపుతుందో అర్థం అవుతుంది. పర్యాటక రంగానికి ప్రాధాన్యత పేరుతో హిమాలయాల విధ్వంసానికి పూనుకొంటున్నామనే ఆందోళన కలుగుతుంది. మరోవంక సులభతర వ్యాపారంలో భారత దేశం 2014లో 142వ రాంక్‌లో ఉంటే, ప్రపంచ బ్యాంకు ఈ రాంక్‌లు ఇవ్వడం ఆపివేసిన 2019లో 63వ రాంక్‌కు చేరుకున్నాము. కానీ పర్యావరణంలో మాత్రం 2012లో 125వ రాంక్ లో ఉంటే 2022 నాటికి 180వ రాంక్‌కు దిగజారిపోయాము. తాజాగా పర్యావరణ పత్రిక డౌన్‌తో ఎర్త్‌తో కలిసి సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్‌ఇ)విడుదల చేసిన వార్షిక గణాంకాలు సైతం పర్యావరణ విధ్వంసం ఫలితంగా ఎంతగా దిగజారిపోతున్నామో వెల్లడి చేస్తున్నాయి. మరో వారం రోజులలో దేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్న సమయంలో కఠిన వాస్తవాలతో కూడిన ఈ గణాంకాలు వారికి ఓ విధంగా కనువిప్పు కాగలవని ఆశిద్దాము. ఈ నివేదిక వెల్లడించిన గణాంకాలు భయంకరమైన చిత్రాన్ని చిత్రించాయి.కానీ అందులో ఒక అవకాశం దాపురించింది. ఈ నివేదిక కొత్త పాలన ప్రాధాన్యతలను వివరిస్తుంది. –ఈ రోజు మనం ఎదుర్కొంటున్న వాతావరణ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని మన అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాల్సిన రంగాలను సూచిస్తుంది' అని సిఎస్ఇ డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ తెలిపారు. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ లక్ష్యాలను చేరుకోవడానికి సంసిద్ధతకు సంబంధించి 166 దేశాలలో భారతదేశం 112వ స్థానంలో ఉంది. భారత దేశ పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి (హైడ్రోతో సహా) వాస్తవానికి 2022–23, 2023–24 మధ్య 1.5% తగ్గింది. 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఉత్పత్తిపడిపోయింది. తలసరి ఆరోగ్య వ్యయం కూడా తగ్గుతోంది. 12 రాష్ట్రాలు జాతీయ సగటు కంటే దిగువన ఉన్నాయి. జాతీయ పంటల బీమా పథకం కింద బీమా చేయబడిన ప్రాంతం 2022–23లో పథకం ప్రారంభించినప్పటితో పోలిస్తే 12 శాతం తగ్గింది. అనేక రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తక్కువ తలసరి ఆరోగ్య వ్యయం, అధిక సంక్రమించని వ్యాధుల సంభవం, పునరుత్పాదక శక్తి ఉత్పత్తి క్షీణించడం, సరిపోని పంట బీమా కవరేజీతో పోరాడుతున్నాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నట్లు డౌన్ టు ఎర్త్ మేనేజింగ్ ఎడిటర్ రిచర్డ్ మహాపాత్ర తెలిపారు. 26 రాష్ట్రాలు/ యుటిలలో మొత్తం మరణాలలో 50% నాన్–కమ్యూనికేబుల్ డిసీజెస్. ఢిల్లీ, గోవా, కేరళ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, తెలంగాణ, దేశంలోని ఈశాన్య ప్రాంతాల్లోని చాలా రాష్ట్రాలు ఉన్నాయి. 23 రాష్ట్రాలు / యుటిలు గ్రామీణ గృహాలలో 100 శాతం కుళాయి నీటి కనెక్షన్‌లను సాధించలేదు. పశ్చిమ బెంగాల్ వెనుకబడిన రాష్ట్రాలలో ఒకటిగా అవతరించింది. తొమ్మిది రాష్ట్రాలు/ యుటిలలో వాయు కాలుష్య స్థాయిలు చాలా ఎక్కువగా ఉన్నా యి. నిర్దుష్టమైన ప్రణాళిక లేకుండా విశృంఖలంగా జాతీయ రహదారుల విస్తరణ చేపడుతూ ఉండడంతో వ్యవసాయ భూములు తగ్గిపోతున్నాయి. ఎప్పుడూ నాలుగేళ్లకు సరిపడే ఆహార ధాన్యాలు నిల్వఉండే దేశంలో ఇప్పుడు ఒక ఏడాది పంటల ఉత్పత్తి తగ్గితే ఆహార కొరతే అనే భయం వెంటాడుతున్నది. దేశం ఆహార భద్రత ప్రశ్నార్థకంగా మారే ఆందోళన వ్యక్తం అవుతుంది. తలసరి విద్యుత్ లభ్యత పరంగా, 16 రాష్ట్రాలు/ యుటిలు జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కేరళ, జార?ండ్, అసోం, బీహార్ వంటి పెద్ద రాష్ట్రాలు ఈ జాబితాలో ఉన్నాయి. 2023లో భారతదేశం అత్యంత వేడి వాతావరణం చూసింది. దేశంలోని 36 రాస్త్రాలు/ యుటిలు ఉంటే 26 రాష్ట్రాలలోని 102 వాతావరణ స్టేషన్లు రికార్డ్ బ్రేకింగ్ ఉష్ణోగ్రతలను చూశాయి. అదే సమయంలో 23 రాష్ట్రాలు/ యుటిలలో 69 వాతావరణ స్టేషన్లు రికార్డు స్థాయిలో వర్షపాతాన్ని నమోదు చేశాయి. జనవరి 1 నుండి డిసెంబర్ 31, 2023 మధ్య, భారత దేశం 365 రోజులలో 318 రోజులలో తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొందని నివేదిక పేర్కొంది. ఈ సంఘటనలు 3,287 మంది ప్రాణాలను బలిగొన్నాయి. 2.2 మిలియన్ హెక్టార్ల పంట విస్తీర్ణాన్ని నాశనం చేశాయి. 2023 మొదటి మూడు నెలల్లో, మెరుపులు, తుఫానులు అత్యంత తరచుగా సంభవించే తీవ్రమైన వాతావరణ సంఘటనలుగా ఉన్నాయి. ప్రపంచంలో అత్యంత విపత్తు ప్రభావ దేశాలలో భారతదేశం 20వ దేశంగా ఉన్నట్లు ఈ నివేదిక పరిశోధకురాలలో ఒకరైన కిరణ్ పాండే తెలిపారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల పరంగా, భారత దేశపు వాటా 1994 నుండి 2019 మధ్య 115 శాతం పెరిగిందని తెలిపారు. 2019 లో దేశం 2,647 మిలియన్ టన్నుల కార్బన్‌డయాక్సైడ్‌ను విడుదల చేసింది. ఇంధన పరిశ్రమ అతిపెద్ద ఉద్గారిణి. 2019లో మొత్తం జాతీయ కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాల్లో 76% వాటాను కలిగి ఉంది. నీటి కొరత, నీటి కాలుష్యం, నగరాల్లో వాయు కాలుష్యం, క్షీణిస్తున్న ప్రజా రవాణా మొదలైనవి పర్యావరణ సమతుల్యం భారత దేశం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలు.

# "మనిషి"చుట్టూ ముసురుకుంటున్న అజ్ఞానం




మనిషి ప్రాయికంగా హేతువాది. కానీ అతని హేతుత్వం బయటపడనీయకుండా ఆలోచించనీయకుండా మన చుట్టూ అజ్ఞానపు కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. మనిషికి ఊపిరి సలపకుండా, ఉక్కిరిబిక్కిరి అయ్యేట్టుగా ఇంటా బయట మతాల, కులాల, కార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగుతూనే ఉంటాయి. కనీసం ప్రభుత్వం వారు మేధావులు దీనిని అడ్డుకోవడానికి ప్రయత్నం చేయడం లేదు. దేవుడి ఉనికి కాపాడుట కోసం, మతాల ప్రచారం కోసం మన దేశంలో ఎన్నో మత సంస్థలు నిర్విరామంగా పనిచేస్తూనే ఉన్నాయి. అమాయకులైన ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటూనే ఉన్నాయి. ఇది కనిపెట్టని ప్రజలు దేవుడిపై భారం వేసి పోలోమంటూ ఆధ్యాత్మిక ప్రార్థన మందిరాల చుట్టూ తిరుగుతున్నారు. మతాల వల్ల లాభపడేవారు ఈ సంస్థలను నిర్వహిస్తూ, ప్రజల్ని అజ్ఞాన బాట పట్టిస్తున్నారు. ప్రభుత్వం వారు కూడా ప్రజల్ని అజ్ఞానంలో ఉంచడానికి,మత సంస్థలకు ప్రార్థన మందిరాలకు డబ్బులు ఇచ్చి మరీ ప్రోత్సహిస్తున్నాయి.

ఇంట్లో ఉంటే..

ఈరోజుల్లో ప్రతి ఇంట్లో టీవీ చిన్నదో,పెద్దదో తప్పనిసరిగా ఉంటుంది. టీవీ కార్యక్రమాలు మనకు ప్రపంచంలో ఎటువంటి సంఘటనలు జరిగినా అదే నిమిషంలో తెలియజేయడానికి,

మనలో జ్ఞానాన్ని పెంచడానికి ఉద్దేశింపబడినవి. కానీ దానికి విరుద్ధంగా మనలో అజ్ఞానాన్ని పెంచి పోషిస్తూ, ప్రతిక్షణం మన మెదళ్లను అజ్ఞానంతో నింపుతూ, మతాల మత్తులో ముంచేస్తున్నాయి. "మతం కాని మనిషి మహిలో లేడు" అన్నట్టుగా మన దేశంలో ప్రతి మనిషికి ఒక మతం ఉన్నది ప్రతి మనిషికి ఒక కులం ఉన్నది ఇంట్లోనూ,ఒంట్లోనూ సమాజంలోనూ ప్రతి చోట అజ్ఞానపు చీకట్లు ముసురుకుంటున్నాయి.

రిమోట్ చేతిలోకి తీసుకుని నొక్కితే చాలు వరుసగా టీవీ చానళ్లు ఎస్విబీసీ / సాయిధర్మ/ హిందూధర్మ/ భక్తి/ యోగి/ శివశక్తిశాయి/ ఎస్ఎస్ఎస్/ సీవీఆర్ ఓం/ పూజ/ శుభవార్త/ కల్వరి/ గాస్పెల్ / ఆరాధన/ ఆస్థా భజన్/అప్సాన్/ పరాస్/ఈశ్వర్/ పీస్ ఆఫ్ మైండ్/ ఆస్థా/ సంస్కార్/ మదాని/విన్ చానల్/ మున్సిఫ్/ జీ సలాం/ వేదిక్/ సత్సంగ్/ శ్రీ శంకర/ వంటి చానెళ్లన్నీ –దేవుడూ, మతమూ, భక్తీ..! టీవీ వాస్తు,జ్యోతిష్యము, సంఖ్యాశాస్త్రము, రుద్రాక్షలు ధరించడం టీవీ నిండా ఇవే కార్యక్రమాలు ఇక లైవ్లో పూజలు,పునస్కారాలు, దేవుని పేరుతో ఉత్సవాలు జాతరలు సినిమాలలో సీరియల్స్ లో కూడా మతానికి సంబంధించిన దేవుళ్ళ కార్యక్రమాలు ఇవే కనిపిస్తుంటాయి. వినిపిస్తుంటాయి.

ఇంట్లో తీరిగ్గా కూర్చొని ఆలోచించనివ్వకుండా మన మెదళ్ళను భక్తి పిచ్చితో నింపేస్తున్నాయి.

ఇక అదే టీవీలో తినే తిండీ, కట్టే బట్టమీద కూడా దేవుడి పేరుతో దాడి పెంచేశారు! మన ఇంట్లో మనం ఏ వైపున ముఖం పెట్టి కూర్చోవాలో ఏ వైపున పడుకోవాలి? మలవిసర్జనకు ముఖము ఎటువైపున ఉంచాలో కూడా చెప్పే నీచమైన పంతుల్లు కూడా ఉన్నారు.క్రైస్తవులు కల్వరి నూనె, హిందువులు పతంజలి పేస్టు, ముస్లింలు ఫలానా టూరిస్ట్ అంటూ మొదలెట్టేస్తారు!

రంగురాళ్లు, రుద్రాక్షలు, న్యూమరాలజిస్టూ, వాస్తు పండితులూ, ఫలానా పూజా మందిరాలూ, భూత వైద్య శిబిరాలూ వీటికి అదనం!

ప్రవచనాల పేరిట ప్రతి సాయిబు, స్వామి, పాస్టరూ ఎలా స్నానం చేయాలో, గోచీ ఎవరు? ఎలా? వుతకాలో మొదలుపెట్టి, చివరికి ఎలా బతకాలో కూడా చెప్పేవాడే!

ఇక దెయ్యాలను పారద్రోలే దయ్యాల మాంత్రికులు కూడా ప్రతి ఊర్లోను కనిపిస్తుంటారు మానసిక ఆరోగ్యం బాగోలేక పిచ్చిగా ప్రవర్తించడం గమనించి దెయ్యం పట్టిందని ఆత్మ ఆవేశించిందని మోసం మాటలు చెబుతూ దెయ్యాల మాంత్రికులు మనుషులను ఘోరంగా హింసిస్తారు. వాళ్ల చేతులు కాళ్లు కట్టేసి కర్రలతో కొమ్మలతో కొట్టి గాయపరుస్తారు ఆ దెబ్బలకు తాళలేక కొందరు చనిపోయిన సంఘటనలు కూడా మనం వింటుంటాం

మన ఇంటి గడప దాటడానికి ముందే

కొందరు యమగండం, రాహుకాలము, సుముహూర్తాలు చూసుకుని ఇంటి నుండి బయలుదేరుతారు. మంగళవారం ఆ దిక్కు పోకూడదని, గురువారం ఈ దిక్కుపోకూడదని పంచాంగం లో ఉన్న వాటిని యధావిధిగా పాటించేవారు కూడా కొందరు ఉంటారు, శుక్రవారం ఇతరులకు డబ్బు ఇవ్వకూడదని మూఢంగా, మూర?ంగా ప్రవర్తిస్తుంటారు.

ఇక ఏ కార్యక్రమం మొదలుపెట్టినా ముహూర్తం చూడవలసిందే. దానికోసం అంతగా చదువు రాని ఒక బ్రాహ్మణుడి దగ్గరికి విద్యావంతులు సైతం వెళ్ళవలసిందే. ఇల్లు కడితే పూజలు, ఇల్లు కట్టడానికి ముందే పూజలు, ఇల్లు కట్టిన తర్వాత పూజలు, గృహప్రవేశం కోసం పూజలు,రోగం వస్తే పూజలు, చస్తే పూజలు, బతికితే పూజలు అన్నట్టుగా మనిషి పుట్టిన గడియ నుండి చనిపోయే గడియ వరకు, షాపు ప్రారంబించినా, కంపెనీ ప్రారంభించినా చివరకు తల వెంట్రుకలు తీసుకున్నా మంచి రోజు చూస్తుంటారు. పంతులకు దక్షిణలు చదివిస్తుంటారు. ఇవన్నీ పంతులు బొజ్జ నింపుకోవడానికి ప్రజలకు లేని పోనివి కల్పించి చెబుతారు.

ప్రతి పనికి పూజలు చేస్తుంటారు.

మమ్మల్ని కాపాడుమని, మాకు ఐశ్వర్యం ప్రసాదించమని,మా కే కష్టం రాకూడదని, ఆకాశం వైపు చూస్తూ చేతులెత్తి దండాలు పెడుతుంటారు. సుఖదుఃఖాలకు అన్నింటికీ దేవుడే కర్తయని, నమ్ముతారు. అన్ని దేవుడే చేస్తాడని, మనల్ని పుట్టించాడని,సుఖదుఃఖాలకు ఆయనే కర్త, కారణమని, ఆయనను ప్రార్థిస్తే అన్ని కష్టాలు తీరుతాయని, సుఖం లభిస్తుందని ప్రవచనాలు చెప్పే మోసకారి దొంగ పంతుల్లను మనం ఎక్కడో ఒకచోట చూస్తూనే ఉంటాం.

ఇక గడప దాటి బయటకు వస్తే

వీధి వీధినా మతాల గుళ్ళు, గోపురాలు, ప్రార్థనా మందిరాలు మన చెవిలో అదే హోరు

ప్రతిధ్వనిస్తుంటుంది. నామదారులు,

వేషదారులు కనబడుతుంటారు.

వీధిలోగవర్నమెంటు స్కూలు నుండి మిషనరీ స్కూలుదాకా రాబోయే తరాల్ని ప్రశ్నించడం మానేసేలా ప్రతిరోజూ పొద్దున్నే ప్రార్థన పేరుతో పసిమెదళ్ల ట్యూనింగ్!

చిత్రమైన విషయమేమిటంటే సైన్స్ నేర్పాల్సిన ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లో దేవుళ్ళ ప్రార్థనలు చేయిస్తారు. గోడలకు దేవుళ్ళ పటాలు వేలాడదీస్తారు.

రోడ్డుమీద కార్తీక మాసం, రంజాన్ మాసం, డిసెంబర్ మాసం.. అదనంగా ప్రతినెలా రెండుమూడు పండగలు, అవి మర్చి పోవద్దని గుర్తుచేస్తూ వీధుల్లో రోడ్లన్నీ మూసి ఎదురుగా పీర్లు, వినాయకులు, దుర్గల విగ్రహాలు!

శుక్రవారం ముస్లింలూ, ఆదివారం క్రైస్తవులు, మిగతా ఐదురోజులూ హిందువుల దాడి! అలారాలున్నా అజాలు వినిపిస్తారుబీ ప్రతి పండగకీ మైకులు చెవుల్లో దూర్చేస్తారుబీ పిచ్చిముదిరిన రోజల్లా పక్కింటివాడి కొంపలో భజనో, ప్రార్థనో ఏర్పాటుబీ ఇవి సరిపోకపోతే మైదానాల్లో దేవునితో రెండురాత్రులు, ఫలానా స్వామీజీతో సాయంత్రం, ఫలానా ఇస్లాం శాఖ ఇజ్తెమా!


ఆడియాల శంకర్ అధ్యక్షులు

ఇక ప్రతిమతపెద్దా తానో పేద్ద సర్వజ్ఞుడని ఎద ఎత్తుకొని నడక, 'నా కాళ్లు పట్టుకోవా' అనే వెధవ బెదిరింపు చూపులు!

రోడ్డుమీద ప్రతి వాహనం ముందూ, వెనకా సైకిల్ వద్దనుండి కాస్ట్లీ కారుదాకా దేవుడి ఫోటోలు, రాతలు! రోడ్డులో నడుస్తున్నా, వాహనం మీదున్నా రోడ్లకిరువైపులా చూస్తూ గుండెలమీద శిలువల ముద్రణ, చెవులు పట్టుకోవడం, కళ్లు మూసుకోవడం, ఆ చెంపా ఈ చెంపా తామే ఫటాఫటా వాయించుకొంటున్నాడా, లేదా అని చూసే చర్చి, మసీదు, గుడిగోపురాలు!

లిఫ్ట్ నీ, మిషన్లనీ,కంప్యూటర్లనీ, చివరికి ఆకాశంలోకి పంపే రాకెట్లనీ వదలని పూజలు, ఫోటోలు, అగరొత్తులు!

ఇవన్నీ దాటుకుని

ఉద్యోగ నిమిత్తమై ఆఫీస్ కి వెళ్తే అక్కడ ప్రత్యక్షం అయ్యేది గోడలకు దేవుళ్ళ క్యాలెండర్లు, టేబుల్ల పై దేవుళ్ళ బొమ్మలు, మొబైల్ ఫోన్లలో దేవుళ్ల రింగ్టోన్లు ఇవన్నీ చెవులు గింగురుమంటూనే ఉంటాయి.

ప్రతి ఆఫీసుల్లో ముందు వృత్తికి గాక గోడలకు తిరిగి దండాలు! ప్రతి ఉద్యోగి చివరికి ప్రభుత్వ ఉద్యోగి టేబుల్ మీదా పరచిన దేవతలు! పాఠశాలల్లోకి ప్రవేశిస్తున్నా భక్తి, సరస్వతి దేవికి గుడులు, వినాయక విగ్రహాల స్థాపన, వారం పది రోజులు పిల్లలకు పాఠాలు జరగవు.పూజలు ఇక దర్గా, చర్చ్ లదే తర్వాయి!

ప్రతి కార్యక్రమారంభ ముగింపులు, ప్రతి వేడుక, కలయికలు దైవ, మత సంబంధమైనవే!

ఏ మనిషీ మనిషిలా గాక తన మతానికి నిలువెత్తు ప్రాతినిధ్యం వహిస్తూ నుదిటిన బొట్లూ, నామాలూ, తలెత్తితే తలమీద టోపీ, తలదించితే మెడలో శిలువ!

నోరిప్పితే చాలు వాటిని ఎన్నడూ చదవనోడు సైతం ఖురాన్, భగవద్గీత, బైబిల్ సూక్తులు మనకు తెలిసేలోగానే మాటల్లో అలా దొర్లించేసివుంటాడు!

ఫోన్ మోగితే చాలు గాయత్రీ మంత్రం, ఖురాన్ సూక్తులు, యేసయ్య పాటలు రింగ్ టోన్లుగా!

ఇన్ని రోజువారీ పరీక్షలు దుర్నీక్షతతో ఎదుర్కొంటూ శరీరాన్నీ, మనస్సునీ, మేధస్సునీ హేతుబద్ధంగా, తార్కికంగా, సశాస్త్రీయంగా, మానవీకరణంగా ఒక వ్యక్తి ఈ దేశంలో బ్రతకాలంటే సముద్రమంత స్థైర్యం కావాలి, హిమాలయమంత ఎత్తైన వ్యక్తిత్వం కావాలి!

ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహిస్తే మంచిది.

ప్రజలు ఇప్పటికే మూఢాచారాల్లో, అజ్ఞానాంధకారంలో మూర?త్వంతో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మెదళ్ళలో పట్టిన బూజు దులుపుకుంటే మత చెత్తను తీసివేయకుంటే మానవులుగా బతుకులు వ్యర్థం అవుతాయి.

మనిషికి ప్రతిక్షణం ఇలా అజ్ఞానం మాటలు చేతలు వినవస్తుంటే అజ్ఞానపు చీకట్లు చుట్టూరా ముసురుతుంటే ఇక వైజ్ఞానిక ఆలోచనలు ఎలా వస్తాయి? సైన్స్ పరంగా ఎలా ఆలోచిస్తాడు?

ఇది మన సమాజ దుస్థితి.

ఇటువంటి పరిస్థితుల్లో శాస్త్రవేత్తలు ఎలా తయారవుతారు? శాస్త్రీయంగా ఎలా ఆలోచిస్తారు? అందుకే మన దేశంలో బాబాలకు స్వామీజీలకు ఉన్నంత విలువ శాస్త్రజ్ఞులకు ఉండదు. మనదేశంలో చదువుకు విలువలేదు చదువురాని మూరు?డు వేషం వేసి బాబాను అంటే చదువుకున్న మూరు?లు, చాంతాడంత పొడవైన డిగ్రీలు సంపాదించిన వారు కూడా వాని కాళ్ల మీద పడి సాష్టాంగ నమస్కారాలు పెడతారు. ఇక ఈ సమాజాన్ని హేతువాదులే రక్షించాలి.

## అక్రమ రవాణాకు వ్యతిరేకంగా నిలవండి

### – జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీదేవి

యాచారం, జూన్ 27(తీన్మార్ న్యూస్): యాచారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో గురువారం రోజు మేడిపల్లి మాజి సర్పంచ్ బోడ కృష్ణ ఆద్వర్యం లో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీదేవి ముఖ్య అతిథిది గా వచ్చారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి పి శ్రీదేవి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది బలవంతం, బెదిరింపు లేదా బలవంతం వంటి మార్గాలను ఉపయోగించి వ్యక్తులను రవాణా చేయడం, రిక్రూట్ చేయడం, బదిలీ చేయడం, ఆశ్రయం కల్పించడం, స్వీకరించడం వంటివి కలిగి ఉంటుంది అన్నారు. ఈ చర్యలు సాధనాల యొక్క అంతిమ ప్రయోజనం వ్యక్తులను దోపిడీ ప్రయోజనం కోసం ఉపయోగించడం ఈ వ్యక్తుల దోపిడీ వ్యభిచారం, అవయవ వ్యాపారం, లైంగిక దోపిడీ, బలవంతపు శ్రమ, బానిసత్వం బానిసత్వం వంటి వివిధ అత్యంత అవమానకరమైన రూపాలను తీసుకుంటుందన్నారు. మానవ అక్రమ రవాణా యొక్క ముప్పు చాలా పెద్దది, అటువంటి నేరాలను నిరోధించడమే కాకుండా సహాయ పునరావాస ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాల్సిన అవసరం ఉంది. విధానాలు మరింత




మెరుగుపరచబడాలి వివిధ ఏజెన్సీలు,వాటాదారుల ద్వారా తగిన చర్యలు తీసుకోవాలి. మానవ అక్రమ రవాణా నుండి రక్షణ పొందే హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు, దేశంలోని ప్రతి బిడ్డకు,ప్రతి పురుషుడికి,ప్రతి స్త్రీకి గౌరవప్రదమైన జీవితాన్ని అందించడానికి ఈ హక్కును రక్షించాల్సిన అవసరం ఉంది అని జడ్జీ అన్నారు. అలాగే జడ్జీ ఇట్టి కార్యక్రమం లో రైతు చట్టాలు,గృహ హింస చట్టాలు, బాలల చట్టాలు, లీగల్ సర్వీసెస్ చట్టం గురించి చెప్పారు. ఈ యొక్క కార్యక్రమం లో జిల్లా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ శివలీల, స్వరూప, మేడిపల్లి ఎస్ఐ కిషన్, ప్యారా లీగల్ వాలంటీర్లు, అబ్బయ్య, బోడ కృష్ణ పప్పి, సబితా, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



### అనువుల అప్పిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

మంగపేట, జూన్ 27 (తీన్మార్ న్యూస్): మంగపేట మండలం రాజుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల రాఘవరెడ్డి కుమారుడు వెంకటఅప్పి రెడ్డి ఇటీవలే గుండెపోటుతో స్వర్గస్తులవ్వగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తో పాటు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# నిజమైన నిరుపేదలకు న్యాయ పద్ధతిలో భూమి పంపిణీ చేయాలి

**– చేగువేరా యూత్ కమిటీ ఆర్గనైజింగ్ సభ్యులు**
**– దోసపాటి గణేష్**



గరిడేపల్లి, జూన్ 27(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, రాయినిగూడెం గ్రామంలోని పేద బీద కుటుంబాలకు కేటాయించిన భూమిని సరైన న్యాయ పద్ధతిలో పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలి అని ప్రభుత్వ అధికారులకు విన్నవించుకుంటున్నాను అని ఇప్పుడు ఒక్కొక్క ఇంట్లో మూడు కుటుంబాలు ఉండి ఇబ్బందులు పడుతున్న పరిస్థితి గత ప్రభుత్వం భూ పంపిణీ కార్యక్రమంలో విఫలం అయ్యింది. ఈ ప్రభుత్వం అన్న న్యాయం సమకూర్చుందని కోరుకుంటున్నాము పంపిణీ కార్యక్రమం చేపట్టని ఎడల భూమి కబ్జాలకు గురవుతుంది ఓపెన్ ప్లాట్ లకు గవర్నమెంట్ స్థలానికి ఆనుకొని ఉన్న భూస్వాములు భూమిని ఆక్రమించుకొని గత ప్రభుత్వం చనువుతో దొంగ రిజిస్ట్రేషన్ చేపించుకుంటున్నారు. అనే అనుమానం ప్రజల్లో మెలుగుతుంది ప్రజల భూమిని సర్వే నిర్వహించి వారికి పంపిణీ చేసి అట్టి భూమికి చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నామని గరిడేపల్లి మండలంలోని తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న బండ కవిత కి వినతి పత్రం అందించడం జరిగిందని రాయినిగూడెం గ్రామంలో కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న సుధీర్ కి గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలియజేస్తున్నామని ప్రజా సంఘాలు చేగువేరా యూత్ కమిటీ ఆర్గనైజింగ్ సభ్యులు దోసపాటి గణేష్, గరిడేపల్లి మండల హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మీడియా ముఖంగా ఆయన తెలియజేశారు.

# ప్రైవేటు హాస్పటలను ప్రోత్సహించవద్దు

**ప్రభుత్వ హాస్పిటల్లో సౌకర్యాలు కల్పించాలి**




హన్మకొండ, జూన్ 27 (తీన్మార్ న్యూస్): వైద్యం పేరుతో ప్రజలను దోచుకుంటున్న ప్రైవేటు హాస్పటల్లను, ప్రభుత్వం ప్రోత్సహించొద్దని ప్రభుత్వ హాస్పిటల్లో మౌలిక వసతులు కల్పించాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు.
హనుమకొండ రాంనగర్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. ప్రైవేటు హాస్పటల్లో ప్రభుత్వ నిబంధనలను పాటించడం లేదని, వైద్యం కోసం వచ్చే వారికి నిలువు దోపిడీ చేస్తున్నారని, వైద్యం పేరుతో టెస్టులు, మెడిసిన్లు, స్కానింగ్ ల పేరుతో దోపిడీ చేస్తున్న అనేకసార్లు ప్రభుత్వం అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, ప్రైవేటు హాస్పిటల్కు ఉత్తసు పలికే విధంగా వ్యవహరిస్తున్నారని, ప్రైవేటు హాస్పటల్లో వ్యాపారాన్ని అరికట్టడం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. ప్రజలను దోచుకునే ప్రైవేటు హాస్పటలను ప్రారంభించడం అంటే వారి దోపిడీని ప్రోత్సహించినట్లే అవుతుందని, ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు ప్రైవేటు హాస్పటల వ్యాపారంపై ప్రశ్నించాలి తప్ప, వారికి అనుకూలంగా వ్యవహరించడం వల్ల, ఇంకా ఎక్కువ రెచ్చిపోయే అవకాశం ఉందని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమని ప్రజాపాలనని చెప్తూనే ప్రజలను దోచుకునే ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్ ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ వైద్యశాలలో వసతులు మెరుగుపరచాలని, ప్రభుత్వ హాస్పటల్ ను ప్రోత్సహించాలని, ప్రైవేటు హాస్పిటల్లో ప్రమయాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.
ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి లో మాజీ సీఎం కెసిఆర్ ను కలిసిన మల్లక్ సురేష్



వనపర్తి ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్): మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో మాజీ మంత్రులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సందర్శన గత వారం రోజులుగా కొనసాగు తూనే ఉన్నది. తమ అభిమాన నేతను చూసేందుకు టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున ఎర్రవెల్లి నివాసానికి తరలి వస్తున్నారు. వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, వెలటూరు గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, తెలంగాణ ఉద్యమకారుడు వెల్లటూరు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లక్ సురేష్ బుధవారం రోజు, మాజీ సీఎం కేసీఆర్ నీ, మర్యాద పూర్వకంగా, ఎర్రవల్లిలోని తన పామ్ హౌస్ లో, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంట మాజీ ఎంపీపీ దయాకర్, పెద్దమందినడి మండల అధ్యక్షులు ఎం వేణు యాదవ్ తో మర్యాద పూర్వకంగా కలిసారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రతి కార్యకర్తను, అభిమానులను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి ప్రత్యేక సమయాన్ని కేసీఆర్ కేటాయి స్తున్నారు. బుధవారం నాడు జనసందోహంతో ఎర్రవెల్లి పరిసర ప్రాంతా లు కోలాహలంగా మారాయి. జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలు మారుమోగాయి. కార్యకర్తలతో పాటు పలు నియోజక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యే లు, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎంఎల్సీలు, మాజీ చైర్మన్లు తదితర ముఖ్యనేతలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధినేతతో నిత్యం సమావేశమౌతున్నారు. ఈ సందర్భంగా బుధవారం పలు నియోజక వర్గాలనుండి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు నాయకులతో వారి అభ్యర్థన మేరకు పార్టీ అధినేత కేసీఆర్ ఫోటోలు దిగుతూ, తనను కలిసేందుకు వచ్చిన కార్యకర్తలు నాయకులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమా లను తెలుసుకుంటూ వారి నడుమ మధ్యాహ్నం నుంచి సాయంత్రం దాకా దాదాపు ఐదు గంటలపాటు ఓపిక తో అధినేత సమయం కేటాయించారు.

# ఎన్నికల మేనిఫెస్టోలోని ముదిరాజ్ ల రిజర్వేషన్ పరిష్కరించాలి

**మెపా తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్**



హన్మకొండ, జూన్ 27 (తీన్మార్ న్యూస్): గురువారం హన్మకొండ లోని సంఘం కార్యాలయంలో మెపా తెలంగాణ ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ ల చిరకాల వాంఛ అయిన ముదిరాజ్ లను బిసి డి నుండి బీసీ ఏ లోకి మార్చే రిజర్వేషన్ అంశంను ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిందనీ ఈ రిజర్వేషన్ అంశం ను సిఎం రేవంత్ రెడ్డి చాల సందర్భాలలో చాలా మీటింగ్ లలో ప్రస్తావించడం జరిగిందనీ. ఈ స్థానిక ఎన్నికల కంటే ముందు ఈ అంశాన్ని పరిష్కరించాలని అన్నారు. లేని పక్షంలో త్వరలోనే పోరాటానికై భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేస్తామని అన్నారు. అలాగే త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో రాష్ట్రంలోనే అధిక జనాభా ఉన్న ముదిరాజ్ లకు మంత్రి పదవి ఇవ్వాలని, మరికొందరికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శులు నీరటి రాజు ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్, అచ్చునూరి కిషన్ ముదిరాజ్, చెన్న బోయిన సాయి శివ ముదిరాజ్, రావుల రానా ప్రతాప్ ముదిరాజ్, సింగారపు రామ కృష్ణ ముదిరాజ్, పులి రాజేష్ ముదిరాజ్ లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదర్శమూర్తి,అసాధారణ ప్రతిభాశాలి "హెల్లన్ కెల్లర్"

**– ధరణకోట నర్సింహా వి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్): చిన్న తనం నుంచే మూడు రకాల వైకల్యాలను జయించి, అసాధారణ ప్రతిభను కనబర్చిన హెల్లన్ కెల్లర్ జీవితం మనకు ఆదర్శం కావాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో జరిగిన "హెల్లన్ కెల్లర్" 144 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్లన్ కెల్లర్ పుట్టుకతోనే చెవుడు, మూగ, అంధత్వం కల్గి ఉన్నా, అధైర్య పడకుండా ఆమె వికలాంగుల, మహిళల హక్కుల కోసం కృషి చేసారని ఆయన అన్నారు. హెల్లన్ కెల్లర్ రచయితగా, సంఘసంస్కర్త గా చేసిన సేవలు మరువలేనివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు జాగిళ్ళపురం అయిలయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న'ను సన్మానించిన మెపా తెలంగాణ

**– ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నను ఆదర్శంగా తీసుకోవాలి**
**– మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**

హన్మకొండ, జూన్ 27 (తీన్మార్ న్యూస్): ఇటీవల ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తీన్మార్ మల్లన్న ఉమ్మడి వరంగల్' జిల్లా'కు విచ్చేసిన సందర్భంగా మెపా తెలంగాణ ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి హన్మకొండ హరిత కాకతీయ హెూటల్ లో జరిగిన అభినందన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సన్మాన గ్రహీత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఈ విజయంలో భాగస్వాములైన మెపా పట్టభద్రులకు, నా విజయం కోసం పని చేసిన మెపా సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన ముదిరాజ్'ల రిజర్వేషన్ అంశంను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, రిజర్వేషన్ సాధన కోసమే మెపా మద్దతు ఇచ్చిందని, ఈ స్థానిక సంస్థల ఎన్నికలలోపే ముదిరాజ్'ల సమస్యలు పరిష్కారం చేయాలని, ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలోని విద్యార్థులకు విద్య, ఉద్యోగ, సాధికారత కోసం నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్, అచ్చునూరి కిషన్ ముదిరాజ్, చెన్న బోయిన సాయి శివ ముదిరాజ్, రావుల రానా ప్రతాప్ ముదిరాజ్, సింగారపు రామ కృష్ణ ముదిరాజ్, పులి రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల ఆత్మ బంధువు సీఎం రేవంత్ రెడ్డి

**– కోడిదల నరేష్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి వికలాంగుల ఆత్మ బంధువని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకులు కోడిదల నరేష్ అన్నారు. గురువారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఉన్నత విద్య లో 5% రిజర్వేషన్ మరియు 5ఏండ్ల సడలింపు ఇస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ యాక్ట్ 49/2016 నీ అనుసరిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయం అని ఈ ఉత్తర్వులు వలన ప్రభుత్వ అనుబంధ ఉన్నత విద్యా సంస్థలలో 5%తగ్గకుండా సీట్లు కేటాయించాలి అని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం తరుపున రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు. గత 10ఏండ్లుగా కెసిఆర్ పాలనలో మేము ఎన్ని పోరాటాలు చేసిన, ఉద్యమాలు చేసిన ఇవ్వని ఉత్తర్వులు ఒక్కొక్కటిగా కాంగ్రెస్ పార్టీ అధికారము లొకి రాగానే అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకి దేవుడిచ్చిన ఆత్మ బంధువు అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగులు కేతావత్ మురళి నాయక్, భువనగిరి నర్సింగా రావు, మహ్మద్ అన్వార్, కారింగుల యాదగిరి, జలపు సిద్ధారెడ్డి, బాలరాజ్, బండి కృష్ణ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్‌లో రూ.16.01 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు

**జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి వెల్లడి**



వరంగల్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): జిల్లా పరిషత్ పరిధిలోని 16 మండలాల్లో గడిచిన ఐదేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు, ఇతర నిధులు రూ.16.01 కోట్ల వ్యయంతో 701 అభివృద్ధి పనులు చేపట్టినట్లు జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి తెలిపారు. జెడ్పీ కార్యాలయంలో బుధవారం ఆమె మాట్లాడుతూ 2019లో జిల్లా పరిషత్ ఏర్పడినప్పటికీ 15వ ఆర్థిక సంవత్సరం నిధుల కేటాయింపు అనంతరం అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. 2020-21లో రూ.276.57 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులు రాగా 107 పనులు, 2021-22లో రూ.204.85 లక్షలతో 65 పనులు, 2022-23లో రూ.212.34 లక్షలతో 90 పనులు, 2023-24లో రూ.213.83 లక్షలతో 118 పనులు చేపట్టినట్లు తెలిపారు. మొత్తం రూ.887.59 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన 380 పనులు దాదాపు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక గ్రాంట్‌గా రూ.377.99 లక్షలు రాగా 153 పనులు చేపట్టి పూర్తి చేశామని వివరించారు. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ కింద వచ్చిన రూ.316.16 లక్షలతో 168 పనులు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ పరిధిలో 19 మందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చామని, నలుగురు ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చామని తెలిపారు. వరంగల్ రూరల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా 5 జూలై 2019న బాధ్యతలు చేపట్టినట్లు పేర్కొన్నారు. జూలై 4న చివరి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఆరు జెడ్పీలు ఏర్పడడంతో నిధులు లేమి ఏర్పడిందన్నారు. జనరల్ ఫండ్ లేక పోవడంతో ఆర్థిక పరమైన నిర్ణయాలు తీసుకులేక పోయామని ఆమె తెలిపారు. చివరి సమావేశంలో జరిగే అంశాలపై జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, డిప్యూటీ సీఈఓ పవన్‌కుమార్, సూపరింటెండెంట్ ఉదయభాస్కర్‌తో ఆమె కార్యాలయంలో చర్చించారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలి

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ములుగు, జూన్ 27 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి.శ్రీజతో కలిసి ములుగు వెంకటాపూర్ గోవిందరావుపేట మండలాల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్థానిక వనరులు, సమస్యలు, ఎన్ని విధాలుగా జీవనోపాధి కల్పించే అవకాశాలు ఉన్నాయో, ప్రధాన సమస్యలు, స్థానిక యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం వంటి తదితర అంశాలపై సర్వే సమగ్రంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలకు జీవనోపాధి, చిన్నచిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ఎలాంటి ఆవశ్యకత ఉంటుందో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు వెంకటాపూర్ గోవిందరావుపేట్ మండలాల మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్స్ , తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల అభివృద్ధిపనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ**



వెంకటపూర్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ వెంకటపూర్ మండలంలోని జవహర్ నగర్ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా సదరు పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పెండింగ్ లో ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

# స్పోర్ట్స్ పాఠశాలలో అడ్మిషన్ కొరకు ఆహ్వానం

### గొంది దివాకర్ మండల విద్యాధికారి



గోవిందరావుపేట, జూన్ 27 (తీన్మార్ న్యూస్): గోవిందరావుపేట స్పోర్ట్స్ పాఠశాలలో అడ్మిషన్ కొరకు నాలుగో తరగతిలోపు విద్యార్థులకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో గురువారం క్రీడలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి గొంది దివాకర్ తెలిపారు. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుతున్న కరీంనగర్, ఆదిలాబాద్, హకీం పేట్, లో గల స్పోర్ట్స్ స్కూల్ లో అడ్మిషన్ కొరకు 4 వ తరగతి లోపు బాల బాలికలకు పలు క్రీడలు నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల బాల బాలికలకు, బ్యాటరీ టెస్ట్, రన్నింగ్, త్రో బాల్, పలు అంశాల్లో ఎంపికలు జరిపి 10 మందిని ఎంపిక చేయడం జరిగింది. వీరిని ములుగు జిల్లా కేంద్రంలో జరిగే ఎంపికకు పపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి లు యం సుధాకర్, యాలం ఆదినారాయణ బీ సరిత, ఉపాధ్యాయులు, కన్నయ్య, ఎం ఆర్ సి విష్ణు, సీనియర్ క్రీడాకారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 3నెలల్లో 22 హుండీలలో వచ్చిన మేడారం ఆదాయం రూ. 21,83,867



తాడ్వాయి, జూన్ 27 (తీన్మార్ న్యూస్): మేడారం సమ్మక్క- సారలమ్మ హుండీలను దేవదాయ శాఖ అధికారులు భారీ బందోబస్తు నడుమ గురువారం లెక్కించారు. సమ్మక్క ఆదాయం రూ. 21,83,867, సారలమ్మ ఆదాయం రూ. 17,58,083, గోవిందరాజు ఆదాయం రూ. 1,13,998, పగిడిద్దరాజు రూ. 1,54, 954. సమ్మక్క సారలమ్మ మొత్తం వనదేవతల ఆదాయం 42,10, 902 లక్షలు ఆదాయం వచ్చినట్లుగా ఎండోమెంట్ ఈవో రాజేంద్రం తెలిపారు. మహా జాతర అనంతరం మార్చి 28, నుండి జూన్ 27 వరకు మూడు నెలల్లో 22 హుండీలలో వచ్చిన మేడారం వనదేవతల ఆదాయం అని తెలిపారు. కాగా స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, పూజారులు చంద గోపాల్, చందా రఘుపతి, సిద్ధబోయిన అరుణ్, సిద్ధబోయిన నితిన్, వసంతరావు, కాక కిరణ్, పూజారులు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సూపరిండెంట్ క్రాంతి, జూనియర్ అసిస్టెంట్లు, రాజేశ్వరరావు, జగన్, మధు, రఘుపతి, బాలకృష్ణ, కిషన్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేగల సాంబయ్య, ఎండోమెంట్, రెవెన్యూ ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న డీఈఓ

### అధిక ఫీజులు నియంత్రనకు డిమాండ్
### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్



ములుగు, జూన్ 27 (తీన్మార్ న్యూస్): ప్రైవేటు విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా కేంద్రంలో నడుస్తున్న ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడంటూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్స్ విచ్చలవిడిగా చెలరేగిపోతుంటే నిమ్మకు నేరెత్తన్నట్టుగా జిల్లా విద్యాధికారి పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అని వారు అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రైవేటు స్కూళ్లపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రైవేటు స్కూల్లలో బుక్స్, యూనిఫామ్, షూ, టైం బెల్ట్, ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని తదితర వస్తువులు స్కూల్లో అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదే కాకుండా అధిక ఫీజులు నియంత్రించి ఫీజుల చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



వనపర్తి ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్): హీరో ప్రభాస్ కల్కి సినిమా విడుదల సందర్భంగా, వనపర్తి జిల్లా కేంద్రంలో యువశక్తి ఫౌండేషన్ చైర్మన్ మరియు ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ వనపర్తి ప్రధాన కార్యదర్శి సాయి తేజ సహకారంతో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభాస్ నటించిన కల్కి మూవీ విడుదల సందర్భంగా ప్రభాస్ అభిమానులచే రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో సాయి తేజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుగా ఉండాలి, భయపడకూడదు, రక్తదానం చేయడం వల్ల రక్తం తీసుకున్న వారి కంటే ఇచ్చిన వారిగా లాభం ఎక్కువ, మన శరీరంలో రక్తం శాతం 14 కు మించి ఉండరాదు, రక్తం ఎక్కువగా ఉంటే గుండెపోటు, అధిక కొవ్వు తో కూడిన రోగాలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి రక్త దానం చేయడం వల్ల సమాజానికి మరియు మనకు కూడా ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. రక్తదానం మహాదానం రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి అని ఫౌండేషన్ చైర్మన్ సాయితేజ తెలిపారు. ఈ కార్యక్రమం లో సాయి తేజ, విజయ్ కుమార్, రోహన్ చారి, ఎండీ ఫిరోజ్, ఫయాజ్ ఖాన్, శివ, బల్వీర్, కిరణ్, శివంజీ, వెంకటేష్, మన్నెం, భాను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల మొర వినేదెవరు...

కరీంనగర్, కరీంనగర్ జిల్లా గ్రామ పంచాయితీలో బిల్లులు పేరుకు పోయాయి. పెండింగ్ బిల్లుల కారణంగా.. మాజీ సర్పంచ్ లు ఆందోళన చెందుతున్నారు. సరిగా బిల్లులు రాకపోవడంతో.. అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే పలువురు మాజీ సర్పంచ్‌లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అంతే కాకుండా.. సర్పంచ్ ల పదవీకాలం ముగిసి ఆరు నెలలు గడుస్తోం ది. దీంతో పెండింగ్ బిల్లులు మంజూరు కాక చాలా ఇబ్బందులు పడుతున్నారు లోకల్ నాయకులు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రామ పంచాయతీ బిల్లులు పెండింగ్?లో ఉన్నాయి. స్థానికంగా నిధులు లేనప్పటికీ.. గతంలో సర్పంచ్?లు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. వాటికి సంబంధించిన నిధులు సక్రమంగా సమయానికి రావడం లేదు. దీంతో కనీసం సిబ్బందికి కూడా వేతనాలు చెల్లించే పరిస్థితి లేదు. ఒకవేళ నిధులు విడుదలైన ప్పటికీ.. విద్యుత్ బిల్లుల కోసం వినియోగిస్తున్నారు. గతంలో అప్పుల బాధ భరించలేక.. సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అంతేకాదు.. పదవి నుంచి తప్పుకున్న వారు కూడా ఉన్నారు. పదవీకాలం జనవరి 31తో ముగిసింది. కానీ ఇప్పటికీ వారు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు మంజూరు కాలేదు. తాము అప్పులు తెచ్చి అభివృద్ధి చేశామని.. నిధులు మంజూరు చేయాలని కోరుతు న్నారు. మేడిపల్లి మండలం గోవిందారం మాజీ సర్పంచ్ మధుకర్.. సుమారుగా రూ.18 లక్షల వరకు ఖర్చు పెట్టానని చెబుతున్నారు. వివిధ అభివృద్ధి పనుల కోసం వెచ్చించామని తమ గోడు వెల్లగక్కుతున్నారు. కానీ నిధులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల చుట్టు తిరిగినా లాభం లేకుండా పోయిందని కొందరు చెబుతున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా నిధులు మాత్రం మంజూరు చేయడం లేదు. అదే విధంగా.. హుజురాబాద్ మండలం రంగాపూర్ మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి సుమారు రూ. 60 లక్షల విలువైన అభివృద్ధి పనులు చేశామని చెబుతున్నారు. అక్కడ కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ముందుగా నిధులు ఇవ్వనప్పటికీ తమ సొంత డబ్బులతో చాలా గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించారు. అయితే ప్రభు త్వం నుంచి నిధులు మంజూరు చేయకపోవడంతో అప్పుల పాలవు తున్నామని ఆవేదన చెందుతున్నారు. 6 నెలల క్రితం ఏర్పాటైన కొత్త ప్రభుత్వం వెంటనే స్పందించి..తాము పెట్టుబడి పెట్టిన నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుతుంది.అయినా నిధులు మంజూరు కావడం లేదని చెబుతున్నారు. పైగా వర్షాకాలం మొదలై జిల్లాలో సిజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉందని.. కనీసం వాటికోసమైనా గ్రామపంచాయతీల నిధులు మంజూరుచేయాలని వాపోతున్నారు.

# పలుస శంకర్ గౌడ్ కుటుంబంను పరామర్శించిన రావుల చంద్రశేఖర్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్): సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాతృమూర్తి మాజీ సర్పంచ్ శ్రీమతి అనసూయమ్మ అకాలమరణం తెలుసుకొని మద్రికుంట లోని వారి ఇంటికి వెళ్లి కుటుంబంను కలసి తల్లి చనిపోవడం బాధకరము. తల్లికి రుణం తీర్చుకునే అవకాశం అందరికి రాదు. 10 ఏళ్లుగా గుండె ఊపిరితిత్తుల సమస్య తో బాధ పాడుతు 86 సంవత్సరాలు జీవించడం మీరు అమ్మకు చేసిన సేవ గొప్పది. అమ్మ జ్ఞాపకాలతో ధైర్యంగా ఉండాలన్నారు. వారితో పాటు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు, నందిమల్ల అశోక్, గౌస్, జిజే శ్రీనివాసులు, నందిమల్ల రమేష్, తదితరులు పాల్గొనారు.

# లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలి

### -సముద్రాల విజయసారథి, టీబిఎస్ ఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి

కమాన్ పూర్: గత ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ సంఘం కోసం మంజూరు చేసిన నిధులను వెంటనే లబ్ధిదారులకు అందించాలని టీబీ ఎస్ ఎస్ రాష్ట్ర కోశాధికారి సముద్రాల విజయ సారథి కోరారు.

గత ప్రభుత్వంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా అర్హులైనవారికి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి వివేకానంద ఓవర్సీస్ పథకం ద్వారా 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు చేసింది. ఈ పథకం ద్వారా 300 మందికి పైగా విద్యార్థులకు వారి అర్హతలను పరిశీలించి సాంక్షన్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. ఇంతలోనే ప్రభుత్వం మార్పు, ఎన్నికల కోడ్ రావడం, ఇత్యాది కారణాలవల్ల ఆ అమౌంటు లబ్ధిదారులకు చేరడం ఆలస్యమవుతుంది. ఇప్పటికే విదేశీ యూనివర్సిటీలో సీట్లు పొంది ఎలాగూ ఈడబ్బు అందుతుంది అని నమ్మకంతో అప్పుచేసి విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యలో జాయిన్ అవ్వడం జరిగింది. నెలలు గడిచిన కొద్దీ తెచ్చిన అప్పులకు వడ్డీ భారం ఎక్కువవుతుంది మరియు సాంక్షన్ లెటర్ వచ్చిన, ఎప్పుడు అమౌంట్ రిలీజ్ అవుతుందో తెలియని అయోమయ స్థితిలో తల్లిదండ్రులు చాలా ఆందోళనలో ఉన్నారు. చిన్నాచితక పనులు చేసుకుంటూ భారంగా జీవనం గడిపే పేద బ్రాహ్మణుల పిల్లలు విదేశాల్లో చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందని ఆలోచనతో శక్తికి మించిన అప్పులు చేసి మరీ ఉన్నత చదువులకు పంపించారు. ఇంతమంది తల్లిదండ్రుల మనోవేదనను సహృదయంతో అర్థం చేసుకొని ముఖ్యమంత్రిగారు ఈసమస్య పరిష్కరించాలని, కన్నీళ్ళతో వేడుకుంటూ, వీలైనంత త్వరగా నిధులు విడుదలకు కృషి చేస్తే ఇంతమంది బ్రాహ్మణుల జీవితాల్లో శాశ్వతంగా వెలుగునింపిన వారవుతారని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నాయకులు, రాష్ట్ర కోశాధికారి సముద్రాల విజయసారథి ఒక ప్రకటనలో విన్నవించారు. ఈ కార్యక్రమంలో టీబిఎస్ ఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూరి రామేశ్వరరావు, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు నమిలికొండ కిరణ్ విష్ణుదాస్ వంశీ పాల్గొన్నారు.

# నీట్ అక్రమాలు తీసే పనిలో అధికారులు

న్యూఢిల్లీ, నీట్ (యూజీ) పరీక్షలో గ్రేస్ మార్కులు కలిపిన 1563 మందికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) ఆదివారం (జూన్ 23) రీ ఎగ్జామ్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా మొత్తం 7 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించారు. అయితే పరీక్షకు భారీ సంఖ్యలో విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 1563 మందికి గానూ కేవలం 813 మంది మాత్రమే హాజరవడం చర్చణీయాంశంగా మారింది. 750 మంది పరీక్షకు హాజరు కాలేదు. చండీఘర్‌లో ఇద్దరు అభ్యర్థుల పరీక్ష రాసేందుకు అర్హత సాధించగా, వీరిద్దరూ పరీక్షకు హాజరుకాకపోవటం గమనార్హం. ఛత్తీస్‌గఢ్‌లో 602 మంది పరీక్ష రాసేందుకు అర్హత సాధించగా.. వారిలో 291 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. అంటే 311 మంది గైర్హాజరయ్యారు. హర్యానాలో 494 మంది అభ్యర్థులలో 287 (58 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారు. 207 మంది డుమ్మా కొట్టారు. మేఘాలయ లో 464 మందికి పరీక్ష రాసేందుకు అర్హత ఉండగా.. వీరిలో 230 మంది గైర్హాజరయ్యారు. 234 మంది అంటే 50.43 శాతం మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. గుజరాత్‌లో ఒకేఒక అభ్యర్థి పరీక్షకు అర్హత సాధించగా.. ఆ విద్యార్ధి పరీక్షకు హాజరయ్యాడు. ఈ ఏడాది మే 5వ తేదీన నిర్వహించిన నీట్ యూజీ పరీక్షలో ప్రశ్నాపత్రం ఆలస్యంగా అందించడంతో వారందరికీ ఎన్‌టీఏ గ్రేస్ మార్కులను ఇచ్చింది. దీనిపై చెలరేగిన వివాదం సుప్రీంకోర్టుకు చేరడంతో మొత్తం 1563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. దీంతో వీరందరికీ ఆదివారం మద్యాహ్నం 2 నుంచి 5.20 గంటల వరకు పరీక్ష జరపగా కేవలం 52 శాతం మంది మాత్రమే హాజరయ్యారు. మరోవైపు ఎన్నడూలేనిది ఈ ఏడాది జరిగిన నీట్ యూజీ ప్రవేశ పరీక్షలో ఏకంగా 67 మందికి టాప్ ర్యాంకులు రావడం పలు అనుమానాలకు తావిచ్చింది. దీనిపై పలు నగరాల్లో నిరసనలు వెల్లువెత్తడంతో పాటు వివిధ హైకోర్టులతో పాటు సుప్రీంకోర్టులో కూడా పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ సుబోధ్ సింగ్‌ను పదవి నుంచి తొలగించి, అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి అప్పగించింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కూడా ఔెం పనితీరును సమీక్షించడానికి ఏడుగురు సభ్యుల ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. అక్రమాలకు సంబంధించి సీబీఐ ఎఫ్ఐఆర్ దాఖలు చేసింది. ఇప్పటికే పేపర్ లీకేజీలకు సంబంధించి పలువురు విద్యార్థులు పరీక్షకు ముందు రోజు రాత్రి తమకు ఆన్సర్‌లతో కూడిన ప్రశ్నాపత్రం అందినట్లు పోలీసుల ఎదుట అంగీకరించారు. ఈ నేపథ్యంలో పరీక్ష రద్దు చేసి, 24 లక్షల మందికి మళ్లీ పరీక్ష నిర్వహిస్తుందా? లేదంటే కౌన్సెలింగ్ యథావిధిగా కొనసాగిస్తుందా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఎమెర్జెన్సీకి 50 ఏళ్లు...

న్యూఢిల్లీ, 8వ లోక్‌సభ సమావేశాలు వాడిగావేడిగా మొదలయ్యాయి. సభ కొత్తదయినా, వేడి మాత్రం రీ ఫ్రెష్ అయింది. విపక్షాలు ధర్నా మొదలుపెట్టడానికి ముందే, ప్రధాని మోదీ బౌన్సర్ వేశారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లని సందర్భంగా, ఈ అంశాన్ని ప్రస్తావించి విపక్షంపై నిప్పులు చెరిగారు. రాజ్యాంగాన్ని ముక్కలు చేసి, దేశాన్ని ఒక జైలుగా మార్చిన ఎమర్జెన్సీ అనే మచ్చ ఏర్పడి రేపటికి 50 ఏళ్లు అవుతుందని ప్రధాని మోదీ అన్నారు. 50 ఏళ్లనాటి తప్పును పునరావృతం చేసే సాహసం ముణ్ముందు ఎవరూ చేయకుండా దేశ ప్రజలు సంకల్పం తీసుకుంటారని ప్రధాని మోదీ చెప్పారు. ప్రజలను నినాదాలు అవసరం లేదనీ, విధానాలు కావాలని, అందుకే విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రధాని మోదీ సూచించారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని.. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సామాన్య ప్రజల ఆకాంక్షలకు తగినట్లు పనిచేయాలని ప్రధాని మోదీ కోరారు.. కాగా.. ప్రధాని మోదీ వ్యాఖ్యలపై విపక్షం నిరసన వ్యక్తంచేసింది.. రాజ్యాంగం ప్రతులను చేతపట్టుకుని.. కేంద్రం తీరుపై ఇండియా కూటమి నిరసన తెలిపింది. పార్లమెంటులోకి వెళ్లేముందు విపక్షాలు కలసికట్టుగానూ, విడివిడిగానూ ధర్నాచేశాయి. రాజ్యాంగాన్ని మోదీ సర్కారు కాలరాస్తోందని విమర్శించాయి. రాజ్యాంగం ప్రతులను చేతబూని, ఇండియా కూటమి ఎంపీలు నిరసన ప్రదర్శన చేపట్టారు.రాజ్యాంగంపై ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా దాడులు చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ విమర్శించారు. ఈ దాడులు ఆమోదయోగ్యం కావన్నారు. దేశ రాజ్యాంగాన్ని ఏ శక్తి కూడా టచ్ చేయలేదని అన్నారు. ఎమర్జెన్సీ గురించి మోదీ ఇంకెన్నిసార్లు మాట్లాడతారంటూ కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ మల్లికార్జున ఖర్గే నిలదీశారు. మోదీ అప్రకటిత ఎమర్జెన్సీ విధించారని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలన్న తమ ప్రయత్నానికి ప్రజలు మద్దతు పలికారన్నారు ఖర్గే. పార్లమెంట్‌లో లోక్‌సభ సభ్యుల ప్రమాణం స్వీకారం కొనసాగుతోంది. ప్రధాని మోదీతో ప్రమాణస్వీకారాలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత కేంద్ర మంత్రుల ప్రమాణాలు కొనసాగాయి.. తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులు తెలుగులో ప్రమాణం చేశారు. కేంద్ర మంత్రు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ ఎంపీలుగా ప్రమాణం చేశారు. తొలిరోజున 280 మంది ఎంపీలు ప్రమాణం చేస్తారు.

# హైదరాబాద్ పాతబస్తీలో గందరగోళం

- మాతృశ్రీ కాలేజీలో ప్రారంభం కాని ఉద్యోగ పోటీ పరీక్ష
- అధికారుల నిర్లక్ష్యం అభ్యర్థులకు శాపం
- పరీక్షా కేంద్రం వద్ద తల్లిదండ్రుల ఆందోళన

హైదరాబాద్: సైదాబాద్ లోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఉదయం ఎఉఖూఅ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నియామకాల కోసం నిర్వహించే పోటీ పరీక్ష 10 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది అయితే రెండున్నర గంటల తర్వాత కూడా పరీక్ష ప్రారంభం కాకపోవటంతో అభ్యర్థులు అయోమయానికి గురయ్యారు దూరప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థుల తల్లిదండ్రులు, బంధువులు పరీక్షా కేంద్రం వెలుపల ఆందోళనకు వెళ్లారు వారికి మద్దతుగా ఆందోళనకు దిగిన బీజేపీ యువమోర్చా నాయకులు ధర్నా చేశారు. బీజేపీ యువమోర్చా నాయకులను సైదాబాద్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. అయితే పరీక్ష ప్రారంభం కాకపోవడానికి సాంకేతిక సమస్య కారణంగా తెలుస్తుంది. టీజీపీఎస్సీ తరఫున పరీక్ష నిర్వహించాల్సిన టిసిఎస్ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరించడం కారణంగా తెలుస్తుంది ఆన్లైన్ విధానంలో నిర్వహించాల్సిన పరీక్షకు ఒకరోజు ముందుగానే పరీక్షా కేంద్రంలో కంప్యూటర్లను సిద్ధం చేయాల్సి ఉంది. కానీ టిసిఎస్ వారు పరీక్ష నిర్వహించే సోమవారం ఉదయం కేంద్రానికి వచ్చి ఏర్పాట్లు వేయడం తో అవి పని చేయలేదు. అభ్యర్థుల ఆందోళన తెలుసుకున్న అధికారులు ఈ కేంద్రంలోని అభ్యర్థులకు పరీక్షను రీ షెడ్యూల్ చేశారు.

# భార్య జల్సాల కోసం దొంగతనాలు

హైదరాబాద్, హైదరాబాద్‌లో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అంబర్ పేట్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముగ్గురు చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారని వెల్లడించారు. వీరిని పట్టుకునేందుకు తాము ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశామని ఈస్ట్ డీసీపీ గిరిధర్ రావ్ వివరించారు. జూన్ 19న సునీత్ కుమార్ ఓ మహిళ మెడలో గొలుసు దొంగతనం చేసినట్లు వెల్లడించారు. ఈ ముగ్గురు వ్యక్తులు గతంలో కూడా ఇవే పనులు చేస్తూ దొరికిపోయారని అన్నారు. నిందితులను అరెస్టు చేసి.. వారి నుంచి రెండు గోల్డ్ చైన్లు, ఒక స్కూటర్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వివరించారు. ప్రధాన నిందితుడు సునీత్ కుమార్ ఉప్పల్ కల్యాణ్ పురిలో ఉంటారని.. పోతంశెట్టి రవి అనే వ్యక్తి కాప్రాలో ఉంటారని, రాజేశ్ రాథోడ్ అనే వ్యక్తి ఈసీఐఎల్ గాయత్రి నగర్ లో క్రిష్ణా జువెల్లర్స్ అండ్ పాన్ బ్రోకర్స్ నడుపుతున్నట్లుగా పోలీసులు తెలిపారు. భార్య విలాసవంతమైన జీవితం గడపాలని కోరడంతో సునీత్ కుమార్ చైన్ స్నాచింగ్‌లు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేస్తూ చోరీలు చేస్తున్నారని చెప్పారు. దొంగతనం చేసిన ఆభరణాలు, విలువైన వస్తువులను నిందితులు ఎక్కడైనా తాకట్టు పెడితే ఆ తాకట్టు తీసుకున్న వారిపై కూడా కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. సెక్షన్ 411 కింద తాకట్టు తీసుకున్న వారిని కూడా అరెస్టు చేయాల్సి వస్తుందని తెలిపారు. నమ్మకస్తులు అయితేనే బంగారం కుదువకు తీసుకోవాలని వ్యాపారులకు పోలీసులు సూచించారు. మరో ఘటనలో సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచరిస్తున్న చైన్ స్నాచర్‌లను పట్టుకొనేందుకు పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చింది. స్థానిక శంఖేశ్వర్ బజార్‌లో చైన్ స్నాచర్ సంచరిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో.. యాంటీ డేకాయిటీ టీమ్ పోలీసులు శంఖేశ్వర్ బజార్ చేరుకున్నారు. అక్కడ అనుమానాస్పదంగా బైక్ పై తిరుగుతున్న చైన్ స్నాచర్ అమీర్‌ను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నాలు చేశారు. అతను పోలీసులను చూసి ప్రతిఘటించి ఎదురు దాడికి దిగడంతో.. పోలీసులు కాల్పులు చేయాల్సి వచ్చింది. అతను పారిపోయే ప్రయత్నం చేయగా.. చేజింగ్ చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే లొంగిపోవాలని గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. చివరికి ఆ నిందితుడ్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# మళ్లీ చరిత్ర పునరావృతమౌతుంది....

హైదరాబాద్, హస్తం పార్టీలో మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలైంది.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు మొదలయ్యాయి.. మొదట్లో ముగ్గురు గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరగా.. ఇటీవల మాజీ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి.. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.. అయితే.. కేసీఆర్ కుటుంబానికి సాన్నిహిత్యంగా ఉండే వారే పార్టీను వీడుతుండటం.. ప్రస్తుత ఫిరాయింపు రాజకీయ పరిస్థితులపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. చరిత్ర పునరావృతం అవుతుంది? అంటూ కాంగ్రెస్ ప్రోత్సహిస్తున్న పార్టీ ఫిరాయింపుల అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. అధికారంలో ఉన్నామని వీర్రవీగుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని కాంగ్రెస్ కు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల శక్తి ఎప్పుడు అధికారంలో ఉన్నవారి కన్నా కూడా బలంగా ఉంటుందని కేటీఆర్ అన్నారు.. 2004-06 సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక సార్లు పార్టీ ఫిరాయింపులకు పాల్పడింది. అప్పుడు కూడా బీఆర్ఎస్ ఇబ్బందులను ఎదుర్కొంది. ఇలాంటి కష్టసమయాలు బీఆర్ఎస్ కు కొత్త కాదు. కానీ కాంగ్రెస్ పార్టీ నీతి లేని వ్యవహారాలపై తెలంగాణ ప్రజలు ఆందోళనను ఉధృతం చేశారు. ఈ దెబ్బకు కాంగ్రెస్ పార్టీ తల వంచక తప్పలేదన్నారు. ప్రస్తుతానికి తమ పార్టీ ఎమ్మెల్యేల ను ఫిరాయింపులకు పాల్పడేందుకు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి మళ్లీ కచ్చితంగా ప్రజలు బుద్ధి చెబుతారు. చరిత్ర పునరావృతం అవుతుంది.. అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేసింది మీరు కాదా..?బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ స్పందించారు. పార్టీలో చేరికల మీద బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు మట్లాడుతున్నారు.. భట్టి.. ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేసింది మీరు కాదా..? అంటూ ప్రశ్నించారు. శాసనమండలిలో నా ప్రతిపక్ష నేత హోదా మీరు తొలగించలేదా..? అంటూ ప్రశ్నించారు. తమ పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను చేర్చుకుంది మీరు కాదా..? అంటూ పేర్కొన్నారు. బీఆర్ఎస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో 8 సీట్లలో డిపాజిట్ పోయిందని ..ఇప్పుడు అనర్హత వేటు గురించి మట్లాడుతున్నారంటూ షబ్బీర్ అలీ ఫైర్ అయ్యారు. పార్టీ ఫిరాయింపులతో తెలంగాణ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. ఇప్పటివరకు కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య ఐదుకు చేరింది. హస్తం పార్టీలో చేరిన వారిలో దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, సంజయ్ ఉన్నారు.

# అత్యాచార కేసులో రేవణ్ణ పెద్ద కొడుకు

బెంగళూరు: మాజీ ప్రధాని దేవగౌడ కుటుంబాన్ని వరుస లైంగిక వేధింపుల కేసులు నిద్ర లేకుండా చేస్తున్నాయి. మాజీమంత్రి రేవణ్ణ చిన్నకొడుకు ఇప్పటికే లైంగిక వేధింపుల కేసులో కటకటాల్లో ఉంటే, ఆయన పెద్ద కొడుకు కూడా ఇలాంటి కేసులోనే అరెస్ట్ అయ్యాడు. అయితే పార్టీ కార్యకర్తపై అత్యాచారం చేసిన కేసులో అరెస్టయ్యారు సూరజ్ రేవణ్ణ. ఈ కేసును కేసును అఎఆకి బదిలీచేసింది కర్నాటక ప్రభుత్వం. ఎమ్మెల్సీ సూరజ్ రేవణ్ణపై అసహజ లైంగికచర్య ఆరోపణలు వచ్చాయి. 27 ఏళ్ల జేడీఎస్ కార్యకర్తపై సూరజ్ లైంగికదాడికి సంబంధించి కేసు నమోదైంది. హసన్ జిల్లాలోని ఫామ్‌హౌస్‌లో ఈనెల 16న సూరజ్ రేవణ్ణ లైంగికదాడికి పాల్పడినట్లు పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సూరజ్ రేవణ్ణని అరెస్ట్ చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను సూరజ్ రేవణ్ణ తోసిపుచ్చారు. 5 కోట్ల రూపాయలు ఇవ్వనందుకే ఆరోపణలు చేశాడని అంటున్నారు సూరజ్ రేవణ్ణ. సూరజ్ రేవణ్ణ తనపై లైంగికదాడి చేసినట్టు బాధితుడు స్వయంగా కర్నాటక డీజీపీకి ఫిర్యాదు చేశాడు. సూరజ్ రేవణ్ణ జేడీఎస్ తరపున ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2022లో హసన్ జిల్లా స్థానిక సంస్థల నుండి శాసనమండలికి ఎన్నికయ్యారు. అత్యాచారం కేసులో ఆయన్ను సీఐడీ అధికారులు లోతుగా విచారించారు. మహిళలపై అత్యాచారం కేసులో ఇప్పటికే జైలు పాలయ్యాడు ప్రజ్వల్ రేవణ్ణ. అశ్లీల వీడియో కేసులో నిందితుడైన ప్రజ్వల్ రేవణ్ణ దేశానికి తిరిగి వచ్చిన తర్వాత బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఆ యువకుడిని సూరజ్ ట్రాప్ చేసినట్టు తెలుస్తోంది. ఫాంహౌస్‌లో అత్యాచారం చేసిన తరువాత ఆవిషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని కూడా బెదిరించినట్టు చెబుతున్నారు. అయితే తనపై ఆరోపణలను తీవ్రంగా ఖండించారు సూరజ్.

# సౌత్ లో కమలం వికసిస్తోందా...

బెంగళూరు, బీజేపీని ఉత్తరాది పార్టీ అంటారు. దక్షిణాదిన కూడా విస్తరించాలని బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఎన్నికల్లో చాలా వరకూ ముందడుగు వేసింది. వచ్చే ఎన్నికల నాటికి కొన్ని రాష్ట్రాలను కమ్మేసినా ఆశ్చర్యం లేదన్న ఫలితాలు వచ్చాయి. సీట్ల పరంగా మాత్రమే కాదు.. ఓట్ల పరంగా కూడా. నిలకడగా పెరుగుతున్న బీజేపీ ఓటు బ్యాంక్ దక్షిణాదిలో ఆ పార్టీ పవర్ గా మారుతోంది. గతంతో పోలిస్తే ఈ సారి సీట్లు పెద్దగా పెరగలేదు కానీ.. ఓట్లు మాత్రం ఊహించని విధంగా పెరిగాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు చూస్తే మొత్తంమీద బిజెపికి యూపీ, మహారాష్ట్రతో పాటు కొన్ని రాష్ట్రాల్లో ఎదురు దెబ్బ తగిలింది. కేవలం 240 స్థానాలు మాత్రమే తెచ్చుకోగలిగింది. 2014, 2019 ఎన్నికలలో వచ్చిన ఫలితాలను చేరుకోలేకపోయింది. నరేంద్ర మోడీ ఇప్పుడు నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించాల్సి వచ్చింది. ఉత్తర ప్రదేశ్‌లో బిజెపి తీవ్రంగా నష్టపోయింది. మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలోనూ దెబ్బతిన్నది. కానీ ఒడిషాలో బిజెపి మున్నెన్నడూ లేని విజయాలు సాధించింది. 21 లోక్‌సభ స్థానాలలో 20 తెచ్చుకోవడమే గాక మొట్టమొదటి సారిగా అక్క ప్రభుత్వాన్ని ఏర్పరిచింది. ఇక ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ క్రమంగా బలపడుతోంది. సీట్ల వారీగా చూసినప్పుడు బిజెపి ఈ ప్రాంతంలో పెద్ద పురోగతి సాధించినట్టు కనిపించకపోవచ్చు. ఎందుకంటే అయిదు దక్షిణాది రాష్ట్రాలలో కలిపి దానికి 2019లో 29 సీట్లు వస్తే ఇప్పుడు 2024 లోనూ ఆ సంఖ్య పెరిగింది లేదు. కానీ రాష్ట్రాల వారీ పరిస్థితులు, ఓట్ల వాటా బాగా లోతుగా విశ్లేషిస్తే ఓట్ల శాతం గణనీయంగా పెంచుకుంటూ వెళ్తోంది. తెలంగాణలో బిజెపికి 2019లో నాలుగు సీట్లు, 19.45 శాతం ఓట్లు రాగా 2024 ఎన్నికలలో ఆ సంఖ్య రెట్టింపై 8 సీట్లు గెలవగలిగింది. ఓట్ల వాటా కూడా గణనీయంగా 35.19 శాతానికి పెరిగింది. బిఆర్ఎస్ ఓట్ల వాటా దారుణంగా పడిపోవడం బిజెపికే మేలు చేసింది. కర్ణాటకలో బిజెపికి కొంత బలం పోగొట్టుకున్నది. కానీ ఓట్లు కోల్పోలేదు. 2019 ఎన్నికలలో అది 25 సీట్లు 51.38 శాతం ఓట్లు తెచ్చుకుంటే ఇప్పుడు 17 సీట్లకు పరిమితమై 46.09 శాతం ఓట్లు తెచ్చుకోగలిగింది. అయితే జత కలిసిన జేడీఎస్ 5.64 శాతం ఓట్లు తెచ్చుకోవడంతో మొత్తం ఎన్‌డిఎ ఓట్ల శాతం 51.73 అయింది. అంటే బలం నిలబడినట్లే. తమిళనాడులో బీజేపీ ఒక్క సీటు కూడా తెచ్చుకోలేకపోయింది. 2019లో అయిదు సీట్లకు పోటీ చేసిన బిజెపి ఓట్ల శాతం 3.66 శాతం అయితే ఇప్పుడు 11.24 శాతానికి పెరిగింది. పది నియోజక వర్గాలలో బిజెపి రెండవ స్థానంలో వచ్చింది. అంటే కొన్ని సీట్లలో అది ఎఐడిఎంకె ఓట్లను తెచ్చుకోగలిగిందని అర్థమవుతుంది. కేరళలో బిజెపి త్రిసూర్ సీటు గెలిచి మొదటిసారి ఒక లోక్‌సభ స్థానం పొందగలిగింది. 2019లో 12.9 శాతం ఓట్ల శాతం వుంటే ఇప్పుడు 16.67 శాతానికి పెరిగింది. మొత్తం ఎన్‌డిఎ వాటా 19.2 శాతానికి అంటే కేరళలో ఎన్నడూ రానంత అధికంగా పెరిగింది. బిజెపి చాలా బలహీనంగా వున్న ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పొత్తు వల్ల లాభపడింది. 2019లో కేవలం 0.96 శాతం ఓట్లు మాత్రమే తెచ్చుకున్న ఆ పార్టీ ఇప్పుడు మూడు పార్లమెంటు సీట్లు గణనీయమైన ఓట్లను సాధించింది. బీజేపీ కర్ణాటకలో రెండు దశాబ్దాల కిందటే బీజేపీ బలమైన పునాది ఏర్పర్చుకుంది. మిగిలిన దక్షిణాది రాష్ట్రాలలో కూడా నెమ్మదిగా అప్పుడప్పుడూ ఆగుతూనైనా బిజెపి ముందుకు సాగుతున్నది. బీజేపీ రాజకీయాలు చాలా దూరదృష్టితో ఉంటాయి. వచ్చే ఎన్నికల నాటికి హిందీ రాష్ట్రాల్లో దెబ్బతిన్నా సౌత్ లో భారీ విజయాలతో నాలుగోసారి గెలవాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్లాన్ చేసుకుటున్నారు. దక్షిణాదిలో ఆ పార్టీ వ్యూహం అదే? నిరూపిస్తోంది.

# శివన్నగూడెం ప్రాజెక్టు ముంపు బాధితుల అందోళన

నల్గోండ: నల్లగొండ జిల్లా, మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని.. శివన్నగూడెం ప్రాజెక్టు ముంపు బాధితులు మరోసారి ఆందోళన బాట పట్టారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా.. ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం కి భూనిర్వాసితులకు కొందరికి నష్టపరిహారం ఇవ్వకుండానే ఊరికి వెళ్లే దారిని తెంచేసి రాకపోకలకు బంద్ చేశారు. కాంట్రాక్టర్లు, అధికారుల తీరుకు నిరసిస్తూ.. ప్రభుత్వ పనితీరును తప్పు పడుతూ.. ప్రాజెక్టు పనులను అడ్డగించారు బాధితులు. ఈ క్రమంలో.. పోలీసుల సమక్షంలో ప్రాజెక్టు ఆఇ కాశీం వచ్చి.. వచ్చే వారం రోజుల పాటు రాకపోకలకు అంతరాయం కలగకుండా రోడ్డును తవ్వమని హామి ఇవ్వటంతో గ్రామస్తులు శాంతించారు. అయితే.. బాధిత నర్సిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లే రొడ్డును తవ్వేశారు. అధికారులు స్వయంగా హామీ ఇచ్చారని.. మళ్ళీ యధావిధిగా పనులు చేసి తమ గ్రామంలోకి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

# ముందుకు సాగని మహాలక్ష్మి...

వరంగల్, కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో 'మహాలక్ష్మి' పథకం ఒకటి. ఈ పథకంలో భాగంగా తెలంగాణలోని ప్రతీ మహిళకు రూ.2,500 ఆర్థిక సాయం చేయడం. గత ప్రభుత్వం వృద్ధులకు ఆసరా పింఛన్లు, బీడీ కార్మికులకు సాయం చేసింది. అలాగే చదువుకొని ఉద్యోగాలు చేయని వారికి నిరుద్యోగ భృతి అందిస్తామని పేర్కొంది. అయితే ఈ పథకం ప్రారంభం కాకపోవడంతో దీని స్థానంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ మహిళలకు రూ.2,500 సాయం చేస్తానని తెలిపింది. దీంతో చాలా మంది మహిళలు ఇది అందరికీ వర్తిస్తుందని అనుకున్నారు. కానీ ఈ పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం షాకింగ్ న్యూస్ తెలిపింది. అదేంటంటే?తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల పథకాలపై దృష్టి పెట్టింది. వీటిలో కొన్ని ఇప్పటికే అమలు చేసింది. ఇటీవల రుణ మాఫీ కోసం కసరత్తు పూర్తి చేస్తారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రూ.2 లక్షల వకు రుణమాఫీ చేయనున్నారు. దీని తరువాత కాంగ్రెస్ ప్రకటించిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు రూ.2,500 సాయం గురించే ఆలోచిస్తారన్న చర్చ ప్రారంభమైంది. అయితే ఇటీవల జరిగిన సమావేశాలు, విధి విధానాలు చూస్తే ఈ పథకం ఇప్పట్లో ప్రారంభం అయ్యే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం రైతు రుణ మాఫీపై తీవ్రంగా కృషి చేస్తున్నారు. దీని కోసం రూ.40 వేల కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ పథకం తరువాత కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించే అవకాశం ఉంది. అయితే గతంలో లాగా రేషన్ కార్డులను అనర్హులకు కాకుండా అసవరమైన వారికే ఇవ్వాలని అనుకుంటున్నారు. ఇందులో భాగంగా ముందుగా సర్వే చేసిన తరువాత కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించనున్నారు. కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తియిన తరువాతే మహాలక్ష్మి (రూ.2,500) స్కీంను ప్రారంభించే అవకాశం ఉంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. మహాలక్ష్మి పథకం గురించి ఓ న్యూస్ మహిళలకు షాక్ ఇచ్చినట్లయింది. రూ.2,500 సాయం మొత్తాన్ని అందరికీ కాకుండా కొందరికీ మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటికే ఆసరా పింఛన్లు, బీడీ కార్మికులకు కాకుండా కొత్త వారికి ఇవ్వాలని అనుకుంటోంది. అంతేకాకుండా ఉద్యోగాలు చేస్తున్న వారిని కూడా ఇందులో మినహాయించే అవకాశం ఉంది. అంటే ఈ ప్రక్షాళన తరువాత ఎలాంటి ఆదాయం వచ్చే పనులు చేయడంగా గృహిణులుగా ఉన్న వారికి మాత్రమే ఈ సాయం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# పార్టీ మారుతున్న వారిపై బీఆర్ఎస్ న్యాయపోరాటం

హైదరాబాద్, పార్టీ మారుపోతున్న ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ ఆపలేకపోతోంది. బుజ్జగింపుల ద్వారా సాధ్యం కావడం లేదు కాబట్టి .. వారిలో అనర్హతా వేటు భయం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన వారందరిపై అనర్హతా వేటు వేయించేందుకు సుప్రీంకోర్టుకైనా వెళ్లేందుకు వెనుకాడేది లేదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

తెలంగాణ సీఎం కేసీఆర్, కేటీఆర్ లకు అత్యంత సన్నిహితులైన వారు పార్టీ వీడిపోతున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివసారెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం బీఆర్ఎస్ అగ్రనేతలకు ఊహించని షాక్ లాంటిది. వారిని అత్యంత నమ్మకస్తులుగా కేసీఆర్ భావిస్తారు. జగిత్యాల సంజయ్ కుమార్ గెలుపును కల్వకుంట్ల కవిత రెండు సార్లు తన సొంత గెలుపుగా భావించి పని చేశారు. ఆయన కూడా పార్టీ మారిపోవడంతో ఇక రాజకీయాల్లో విశ్వసనీయతకు అర్థం లేదని అనుకుంటున్నారు. అంతకు ముందే కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు వంటి వారు కాంగ్రెస్ లో చేరిపోయారు. వారందిరపై అనర్హతా వేటు వేయించేందుకు న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తున్నారు బీఆర్ఎస్ అగ్రనేతలు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్ పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ వాదిస్తోంది. దానం నాగేందర్ పార్టీ మారినప్పుడు ఆయనపై స్పీకర్ కార్యాలయంలో పార్టీ ఫిరాయింపు పిర్యాదు ఇచ్చారు. తర్వాత హైకోర్టులోనూ పిటిషన్లు వేశారు. వాటిపై విచారణ జరగాల్సి ఉంది. మరో వైపు ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు వరుసగా పార్టీ మారిపోతున్నారు. కేసీఆర్ కుటుంబానికి అత్యంత నమ్మకస్తులైన వారిపై వచ్చే ఒత్తిళ్లు తీవ్రంగా ఉంటాయి కాబట్టి.. మూడో కంటికి తెలియకుండా కండువా కప్పేస్తున్నారు. మిగిలిన ఎమ్మెల్యేలు అందర్నీ ఢిల్లీకి పిలిపించి కండవాలు కప్పుతారని.. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేస్తారని అంటున్నారు. అలాంటి పరిస్థితి రాకుండా అనర్హతా వేటు అస్త్రాన్ని బీఆర్ఎస్ ప్రయోగిస్తోంది. అయితే పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం స్పీకర్ దే తుది నిర్ణయం. స్పీకర్ ఫలానా నిర్ణయం తీసుకోవాలని.. లేదా ఫలానా తేదీలోపు నిర్ణయం తీసుకోలేవని నిపుణులు చెబుతున్నారు. మహారాష్ట్ర విషయంలో అక్కడ పార్టీల్లో చీలిక వచ్చిందని ఈ కారణంగా ఏ పార్టీ వారు ఏ పార్టీలో చేరారన్నది స్పీకర్ తేల్చలేకపోవడం వల్ల మూడు నెలల గడువు పెట్టారని అంటున్నారు. మామూలుగా అయితే అధికార పార్టీల్లో చేరే ఎమ్మెల్యేలపై అనర్హతకు సంబంధించి స్పీకర్లు నిర్ణయాలు తీసకోవడం లేదు. అధికార పార్టీ వ్యూహంలోనే భాగంగానే వారు పార్టీలో చేరుతున్నారు. అయితే న్యాయపోరాటం చేసి అయినా సరే వాళ్లను మాజీలను చేయాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది.


# కుమిలిపోతున్న పవిత్ర... ఆమె లవర్

బెంగళూరు, బెంగళూరు రేణుకాస్వామి హత్య కేసులో అరెస్టయిన నటుడు దర్శన్‌కు పరప్పన అగ్రహార జైలులో ప్రత్యేక బ్యారక్‌ను కేటాయించారు. దర్శన్‌తో పాటు మరో నటుడు ప్రదోశ్‌కు అటాచ్డ్ బాత్ రూమ్‌తో కూడిన ప్రత్యేక బ్యారక్ ఇచ్చారు. రిమాండ్ ఖైదీగా ఉన్న దర్శన్‌కు 6106 నంబరును కేటాయించారు జైలు అధికారులు. జైలులో దర్శన్‌తో పాటు.. పవిత్రా గౌడ ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. దర్శన్ అరకొరగా భోజనం చేస్తున్నట్లు.. రాత్రి ఆలస్యంగా నిద్రపోయినట్లు జైలు సిబ్బంది గుర్తించారు. హత్య కేసులో దర్శన్ అరెస్టయి ఇప్పటికే రెండు వారాలు పూర్తయింది. ఆయన బరువు కొంత తగ్గగా, బీపీ కూడా నియంత్రణలో లేదని జైలు అధికారులు చెబుతున్నారు. ఇక మహిళా బ్యారక్‌లో ఉన్న పవిత్రా గౌడ ఇతర ఖైదీలతో కలవకుండా, ఒంటరిగా ఉంటూ ఏడుస్తున్నట్లు జైలు సిబ్బంది గుర్తించారు. హత్య కేసులో నిందితులు మొత్తం 17మందిని పరప్పన అగ్రహార జైలులోనే ఉంచారు. వీరందరికీ 13 రోజుల రిమాండ్ విధించింది కోర్ట్. నిందితులను బెంగళూరుకు బదులుగా తుమకూరు జైలుకు తరలించాలని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ చేసిన వాదనలకు దర్శన్ తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. కన్నడనాట కలకలం రేపిన రేణుకాస్వామి మర్డర్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.. భార్యను విస్మరించి.. ప్రేయసితో వివాహేతర సంబంధం పెట్టుకుని.. ఇదేమని ప్రశ్నించిన అభిమానిని టార్గెట్ చేసి హతమార్చారు.. నటుడు దర్శన్.. అతని ప్రియురాలు పవిత్ర గౌడ.. రేణుకాస్వామి మర్డర్‌కు ముందు దర్శన్ పవిత్ర కలిసి షెడ్డుకు వెళ్లారు.. రేణుకాస్వామిని పిలిపించి..అతిదారుణంగా కొట్టి చంపేశారు. రేణుకాస్వామి చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత డెడ్ బాడీని మురికి కాల్వలో పడేశారు. ఏం తెలియనట్టు పవిత్ర, దర్శన్ షూటింగ్‌కి వెళ్లారు. కార్తీక్, కేశవ్, నిఖిల్, రాఘవేంద్రలకు డబ్బులిచ్చి లొంగిపోవాలని చెప్పడంతో వాళ్లు సరెండర్ అయ్యారు. కానీ..వీళ్లల్లో ఎవరికి క్రైమ్ బ్యాక్ గ్రౌండ్ లేకపోవడంతో పోలీసులకు ఎక్కడో తేడా కొట్టింది. తమ స్టైల్లో ఇన్వెస్టిగేషన్ చేయడంతో నిజాలు వెలుగులోకి వచ్చాయి

# మెగా జాబ్ మేళాకు భారీ స్పందన

హుస్నాబాద్: యువజన సర్వీసుల శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో హుస్నాబాద్ లో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్మన్ ఆకుల రజిత వైస్ చైర్మన్ అయిలేని అనిత, సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆర్డీవో శ్రీరామమూర్తి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ మెగా జాబ్ మేళ కి మంచి స్పందన వచ్చింది. నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున హాజరయింది. దాదాపు 60 కి పైగా కంపెనీలు పాల్గొన్నాయి. 5000 ఉద్యోగాల నియామకం చేపట్టడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. జాబ్ మేళా కి వచ్చిన వారికి ఇబ్బందులు కలగకుండా ఉండడానికి హెల్త్ క్యాంప్ లు, బోజన వసతులు ఏర్పాటు చేసారు. మంత్రి మాట్లాడుతూ యువజన సర్వీసుల శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కు జీరో నుండి పీజీ వరకు హుస్నాబాద్ నియోజవర్గం నుండి ఆన్లైన్ లో అప్లై చేసుకున్న వారు 6 వేల మంది ఉన్నారు. హుస్నాబాద్ జీరో టూ పీజీ వరకు జాబ్ మేళా లో పాల్గొనడానికి వచ్చిన వారికి స్వాగతం. కు ఎక్కడ ఏ కంపనీ లో జాబ్ కావాలంటే అక్కడ ఇంటర్వ్యూ కి అటెండ్ కావాలి. తదుపరి జాబ్ మేళా మండల స్థాయిలో నిర్వహిస్తాం. జాబ్ మేళా కోసం వేలాది గా యువత తరలివచ్చారు. వారందరికీ మంచి అవకాశం. మీకు ఉన్న నైపుణ్యం తో కావాల్సిన ఉద్యోగం తో ఇక్కడి నుండి వెళ్ళాలని కోరుతున్న. ఇవే కాకుండా విదేశాల్లో కూడా నర్సింగ్ ,నిర్మాణ రంగం,ఇతర రంగాల్లో లక్షల్లో జీతాలు వచ్చే ఉద్యోగాలు ఉన్నాయి. మండలాల వారిగా ఇలాంటివి ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంతాల వారికి కూడా ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాత్రి 10 అయినా సరే ఇక్కడే ఉండి ఓపికగా ఇంటర్వ్యూ అటెండ్ కావాలి. హుస్నాబాద్ లో మొదటిసారి జాబ్ మేళా జరుగుతుంది. ప్రభుత్వం నుండి పకడ్బందీగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాం. నిరుద్యోగులకు దాదాపు ఉద్యోగాలు వచ్చేలా అవకాశాలు కల్పించాలి. ఇవే కాకుండా పాల ఉత్పత్తి, చేపల పెంపకం, గ్రామీణ పరిశ్రమలు కల్పించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి టూరిజం గా కూడా అభివృద్ధి చేస్తాం. ఎవరు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి. అందరూ మంచిగా ఇంటర్వ్యూ చేస్తూ ఉద్యోగాలు పొందే లెటర్ లతో పోవాలి. ఉద్యోగాలు పొందే యువతకు అందరికీ శుభాకాంక్షలని అన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో దారుణం.. భర్తను గొడ్డలితో నరికి చంపిన భార్య



హైదరాబాద్ : సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మద్యం మత్తులో ఓ తండ్రి కన్నబిడ్డ పైనే లైంగిక దాడికి యత్నించడంతో ఆ తల్లి తట్టుకోలేకపోయింది. కామాంధుడి కంబంధ హస్తాల నుంచి తన పిల్లలను రక్షించుకునేందుకు అగ్నిసాక్షిగా కట్టుకున్న భర్తనే కడతేర్చేందుకు నిర్ణయించు కుంది. భర్తను గొడ్డలితో నరికి చంపి పిల్లలను కాపాడుకున్నది. అనంతరం నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తల్లి, కుమార్తె పోలీసుల ఎదుట లొంగిపోయారు. వివరాల్లోకి వెళ్లే.. సంగారెడ్డి జిల్లా చౌటాకూర్ (మం) సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన మాణయ్య, ఇందిర దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వీరి పెద్ద కూతురు భర్త చనిపోవడంతో తల్లిదండ్రుల వద్ద ఉంటూ కూలీ పనులకు వెళ్తున్నది. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి మద్యం మత్తులో మాణయ్య కూతురుతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆగ్రహానికి లోనైన ఇందిర భర్తను గొడ్డలితో నరికి చంపింది. కాగా, ఇంట్లో కొనసాగుతున్న గొడవల నేపథ్యంలో కొద్ది సంవత్సరాల క్రితం వారి కొడుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రమాదాల నివారణకు కవచ్ సంస్థ

ముంబై, రైలు ప్రమాదాలతో నష్ట నివారణకు కేంద్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ముఖ్యంగా జూన్ 17న పశ్చిమ బెంగాల్ రైలు ప్రమాదం తర్వాత, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే అధికారులను నిర్మాణాత్మక మిషన్ మోడ్‌లో భాగంగా కవచ్ సిస్టమ్ అమలును వేగవంతం చేయాలని ఆదేశించినట్లు పలు జాతీయ వార్త పత్రికలు ప్రకటించాయి. వచ్చే ఐదేళ్లలో 44,000 కిలోమీటర్ల ట్రాక్‌లో కవచ్ సేఫ్టీ సిస్టమ్‌ను అమలు చేయాలని భారతీయ రైల్వే యోచిస్తోందని రైల్వే మంత్రిత్వ శాఖ ఇటీవల క్యాబినెట్ సెక్రటరీకి సైతం తెలియజేసింది. కవచ్ అనేది ఆటోమేటెడ్ రైలు రక్షణ వ్యవస్థ, ఇది ట్రాక్‌పై ప్రమాదాలను నివారించడానికి రూపొందించిన భద్రత వ్యవస్థ. కవచ్ 4.0పై జరిగిన సమీక్షా సమావేశంలో, వైష్ణవ్ అన్ని లోకోమోటివ్‌లను ఈ సిస్టమ్‌తో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం, ముగ్గురు తయారీదారులు కవాచ్ వ్యవస్థను ఉత్పత్తి చేస్తున్నారు.రైల్వే మంత్రిత్వ శాఖ ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-హౌరా మార్గాల్లో కవచ్ ఇన్‌స్టాలేషన్‌పై కసరత్తు చేస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి అదనంగా మరో 6 వేల కి.మీ.లకు టెండర్లు జారీ చేసే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రధాన రైల్వే నెట్‌వర్క్‌లు 1980లలో కవచ్ మాదిరిగానే ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ(ఏటీపీ)లకు మారాయి. భారతీయ రైల్వేలు కూడా 2016లో ట్రైన్ కొలిజన్ అవాయిడెన్స్ సిస్టమ్ (టీఏసీఎస్) మొదటి వెర్షన్ ఆమోదంతో ఇదే విధానాన్ని అవలంబించాయి. విజయవంతమైన ట్రయల్స్, 2019లో ఎస్ఐఎల్-4 భద్రతా ధ్రువీకరణను సాధించిన తర్వాత, ఈ వ్యవస్థను 2020లో అధికారికంగా జాతీయ ఏటీపీ వ్యవస్థగా స్వీకరించారు.మూడు భారతీయ కంపెనీల భాగస్వామ్యంతో రీసెర్చ్ డిజైన్, స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (ఆర్డీఎస్ఓ) రూపొందించిన ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ఏటీపీ) వ్యవస్థ కవచ్. ఇది రైల్వే భద్రతను మెరుగుపరచడానికి ఏర్పాటు చేసిన వ్యవస్థ. ఇది రైలు వేగాన్ని పర్యవేక్షిస్తుంది. ప్రమాద సంకేతాలను గుర్తించడంలో రైలు ఆపరేటర్లకు సహాయం చేస్తుంది. సవాలుతో కూడిన వాతావరణ పరిస్థితుల్లో కూడా సురక్షితమైన కార్యకలాపాలను నిర్ధారిస్తుంది. ఇది భద్రతా సమగ్రత స్థాయి-4 (ఎస్ఐఎల్-4) ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించబడిన అధునాతన ఎలక్ట్రానిక్ సిస్టమ్.డ్రైవర్ వెంటనే స్పందించకుంటే రైళ్లకు ఆటోమేటిక్‌గా బ్రేక్‌లు వేయడం ద్వారా కవచ్ పనిచేస్తుంది. ఇది ట్రాక్ స్థానాలు, రైలు దిశలను గుర్తించడానికి ట్రాక్‌ల వెంట, స్టేషన్ యార్డులలో ఉంచిన ఆర్ఎఫ్ఐడీ (రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) ట్యాగ్‌లను ఉపయోగిస్తుంది. యాక్టివేట్ అయినప్పుడు, సమీపం లోని రైళ్ల సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడానికి 5-కిమీ వ్యాసార్థంలో రైళ్లు ఆగుతాయి. ఆన్ బోర్డ్ డిస్‌ప్లే ఆఫ్ సిగ్నల్ యాస్పెక్ట్ (ఓడీడీఎస్ఏ) రైలు ఆపరేటర్‌లను ప్రతికూల దృశ్యమాన పరిస్థితులలో సిగ్నల్‌లను పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది, తద్వారా మాన్యువల్ దృశ్య తనిఖీలపై ఆధారపడటం తగ్గుతుంది. 2022లో దీనిని విజయవంతంగా పరీక్షించారు. కవచ్ వ్యవస్థ ద్వారా ఒక లోకోమోటివ్‌ను ముందు నుంచి కేవలం 380 మీటర్ల దూరంలో ఆటోమేటిక్‌గా ఆపడం ద్వారా వెనుకవైపు ఢీకొనడాన్ని నిరోధించే సామర్థ్యాన్ని ప్రదర్శించింది.

# బీఆర్ఎస్ మరాఠ ఫార్మాలా...

హైదరాబాద్, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని రాజకీయ పార్టీలు పదే పదే చెబుతున్నాయి. దీంతో ఎమ్మెల్యేలుగా గెలుపొందినవారిలో చాలామంది కారు దిగిపోయారు. తమకున్న పరిచయాలతో కాంగ్రెస్, బీజేపీ వైపు వెళ్లిపోతున్నారు. మరికొందరు పుట్టింటికి అంటే టీడీపీలోకి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నారు. అధికారం లేకుంటా ఐదేళ్లపాటు కేడర్‌ని కాపాడుకోవడం కష్టమని అంటున్నారు. ఈ క్రమంలో ఎవరి నచ్చని పార్టీలోకి వారు వెళ్లిపోతున్నారు.ఎమ్మెల్యేలు పార్టీ నుంచి వెళ్లిపోతున్నారన్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కీలక నేతలు వారిలో మంతనాలు సాగిస్తున్నారు. రాబోయే రోజుల్లో పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని చెబుతూ వాళ్లని కన్విన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయినా సరే చాలా మంది కారు దిగిపోతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారుతున్న ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు ఆ పార్టీ సిద్ధమవుతున్నట్లు ఓ ఫీలర్ బయటకు వచ్చింది. ఈ విషయమై న్యాయ నిపుణులతోనూ ఆ పార్టీ చర్చించింది.గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్‌పై స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని గులాబీ పార్టీ చెబుతోంది. తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు.అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు ఎమ్మెల్యేలు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ పార్టీలో సగానికి పైగా ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా స్పీకర్ లేఖ ఇస్తే.. బీఆర్ఎస్ పార్టీ ఉనికి పోతుందని అంటున్నారు. తద్వారా బీఆర్ఎస్‌కు గుర్తు పోతుందని, మొదటికే ముప్పు వస్తుందని అంటున్నారు.మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీలను చీల్చింది బీజేపీ పార్టీ. దీంతో ఆయా పార్టీలు గుర్తులు సైతం కోల్పోయాయి. ఒకవేళ బీఆర్ఎస్ గనుక న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే మహారాష్ట్ర ఫార్ములాను అమలు చేయాలని సగానికిపైగానే ఎమ్మెల్యేలు చర్చించుకుంటున్నారు. మొత్తానికి బీఆర్ఎస్ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నచందంగా మారింది.

# వర్షాకాలము వ్యాధుల పట్ల అజాగ్రత్త వద్దు

## ఏమాత్రం అజాగ్రత్త వహించినా వ్యాధులు సోకే అవకాశాలు

హైదరాబాద్ : వర్షాకాలము వ్యాధుల కాలం.. ఏమాత్రం అజాగ్రత్త వహించినా వ్యాధులు సోకే అవకాశాలున్నాయి. వారం రోజులుగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. పలు కాలనీలో వరద నీరు నిలిచింది. ప్రైవేటు ఖాళీ స్థలాలు, చెరువులు, కుంటలను తలపిస్తున్నాయి. దోమల ఉధృతి ఇప్పుడిప్పుడే పెరుగుతుంది. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ ,విషజ్వరాలు పొంచి ఉన్నాయి. లోతట్టు కాలనీలు, ముంపు ప్రాంతాలపై తక్షణం స్పెషల్ డ్రైవ్ చేపట్టకపోతే కాలానుగుణంగా వ్యాధులు తప్పవు. వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులపై సీరియస్ గా దృష్టి సారించాలి అని ప్రముఖ సామాజిక కార్యకర్త సాయి చౌదరి తెలిపారు.

**వర్షాకాలం వచ్చిందంటే చాలు:**

రాష్ట్రంలోని పలు పురపాలక సంఘాలు, జిపి లలో నివసిస్తున్న ప్రజలు వర్షాకాలం వచ్చిందంటే చాలు వనికి పోతున్నారు. గ్రామ నగర పంచాయతీల విలీనంతో పురపాలక సంఘాలుగా ఆవిర్భవించినప్పటికీ సెమీ అర్బన్ పట్టణాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. చిన్న పల్లెలు, తండాల విలీనంతో గ్రామపంచాయతీలుగా ఏర్పడిన గ్రామపంచాయతీలో కూడా ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. వరుసగా కురిసిన వర్షాలతో లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**వ్యాధుల నివారణకు ఇలా..**

పురపాలక సంఘాలు, గ్రామపంచాయతీల పరిధిలోని ముంపు కాలనీలలో వర్షపు నీరు నిలిచిన చోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. ప్రధాన, అంతర్గత మురుగు కాలువలలో రసాయనాలు పిచికారి చేయాలి. అర్బన్ మలేరియా, ప్రజారోగ్య విభాగాలు బృందాలుగా ఏర్పడి మురికివాడలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. ఇంటింటా సర్వే చేపట్టి కాలానుగుణముగా వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. మలేరియా కార్మికులు నీటి నిల్వలు ఉన్న దగ్గర క్రమం తప్పకుండా ఆయిల్ బాల్స్ ఇతర రసాయనాలు చల్లాలి. దోమల నివారణ కోసం ప్రతిరోజు సాయంత్రం వేళలో ఫాగింగ్ చేపట్టాలి. ప్రతి ఇంట్లో దోమతెరలు వాడేలా చూడాలి. అన్ని ప్రాంతాలలో పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలి. ఇంటింటా చెత్తా సేకరణ 100% చేయాలి. మురుగు కాలువలు శుభ్రం చేయించాలి. ప్రధాన రహదారులు, కాలనీలలో వెంట వెంటనే చెత్తను తరలించాలి. తాగునీటి పరీక్షలు చేయాలి. ఈ సీజన్లో నల్లా నీళ్లు వేడి చేసి కాచి వడగట్టాలి. పైపులైను లీకేజీలు అరికట్టాలి. తాగునీరు కలుషితమవ్వకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలని ప్రముఖ సామాజిక కార్యకర్త సాయి చౌదరి పేర్కొన్నారు.

# మహబూబ్ నగర్ , రంగారెడ్డి జిల్లాలకు గత మార్చి నుంచి జీరో విద్యుత్ బిల్లు అమలు చేస్తాం

**కరెంట్ షాక్ తో మరణించిన వారికి సంబంధించి విధాన నిర్ణయం తీసుకుంటాం**

**సబ్ స్టేషన్ ల స్థాయిలో కమిటీలు వేసి విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం**

**నాగర్ కర్నూల్ లో విద్యుత్ శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**




ఎన్నికల కోడ్ మూలంగా ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లా వాసులు 2500 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకుంటే జీరో బిల్లు సౌకర్యాన్ని పొందలేకపోయారు, ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసింది ఆ రెండు ఉమ్మడి జిల్లాల వాసులకు గత మార్చి నుంచే జీరో విద్యుత్ బిల్లు అమలు చేస్తాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సోమవారం ఆయన నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూరు లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన ఐదు జిల్లాల ట్రాన్స్కో ఎస్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ మూలంగా పొందలేకపోయిన జీరో బిల్లును మార్చి నుంచి అమలు చేస్తాం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల వారి మాదిరిగానే లబ్ధి చేకూరుస్తామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. ఇప్పటికే 200 యూనిట్ల లోపు విద్యుత్ సరఫరా వినియోగించుకొని కరెంటు బిల్లు చెల్లించి ఉంటే వారి నగదు మొత్తాన్ని అకౌంట్లో ఉంచుతాం. ఎప్పుడైనా 200 యూనిట్లకు మించి వాడుకున్న సమయంలో వారి అకౌంట్లో ఉన్న నగదును వినియోగించుకుంటామని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువగా విద్యుత్తు సరఫరా చేసాం, గాలి, వాన అన్నిటినీ ఎదుర్కొని మీరు సేవలందిస్తున్నారు అయినా విద్యుత్ శాఖ పై కొద్ది మంది దుష్ప్రచారం చేస్తున్నారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. దీనికి వెనుక గ్రామస్థాయిలో రాజకీయ కారణాలు ఒక అంశం కాగా, విద్యుత్ శాఖలోని కింది స్తాయి సిబ్బంది ఆ ప్రచారాలకు ఊ తమిస్తున్నారని తెలిపారు. ఈ విషయాలను గమనంలో పెట్టుకొని ఎప్పటికప్పుడు దుష్ప్రచారాలను ఖండించాలని ట్రాన్స్కో ఉన్నతాధికారు లకు సూచించారు.ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి, నిబద్ధతతో ప్రజలకు ఏం చేస్తున్నామో వివరించాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది సమస్యలు సైతం మీరు ఎందుకు మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర జిడిపి పెంచడంలో విద్యుత్ శాఖ ది అత్యంత ప్రాధాన్య పాత్ర అని తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే రాష్ట్రంలో అంత బాగా ఉత్పత్తి పెరుగుతుంది, ఖజానాకు ఆదాయం సమకూరుతుందని వివరించారు. గ్రామస్థాయిలో జరిగే దుష్ప్రచారాలను సిబ్బంది ఖండించాలి, సిబ్బందికి మేము అండగా ఉంటాం సమిష్టి బాధ్యతతో పని చేద్దాం విద్యుత్ శాఖ సేవలు రాష్ట్ర ప్రజలకు అత్యంత అవసరమని తెలిపారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగం అన్నింటికీ జీవనాధారం విద్యుత్ అని తెలిపారు. సిబ్బంది నిబద్ధతతో పని చేయాలి, ప్రతి విషయాన్ని లోతుగా పరిశీలన చేస్తాను, చెడును తొలగించేందుకు వెనకాడను అని తెలిపారు. కరెంట్ షాక్ తో మరణించిన వారికి పరిహారం అందించడంలో విద్యుత్ శాఖ విఫలం అవుతుందని వినిపిస్తోంది, త్వరలో దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం తెలిపారు.విద్యుత్ వైర్లు, స్తంభాలు వంగిపో యీా ఉన్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు. విద్యుత్ అధికారులకు ఎమ్మెల్యేలు ఫోన్ చేసి సమస్య చెప్పినప్పుడు అధికారులు వెంటనే స్పందించాలి, ఎమ్మెల్యేలు తెలిపిన సమస్య ఎంతవరకు పరిష్కరించారు వారికి తిరిగి సమాధానం ఇవ్వాలని డిప్యూటీ సీఎం విద్యుత్ అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో విద్యుత్ సమస్యకు సంబంధించి జీవ, టవ, బవ స్పందించలేదని బాధపడవద్దు 108 మాదిరిగా ఎవరికి, ఏ ప్రాంతంలో వారికైనా విద్యుత్ సమస్య వచ్చినప్పుడు 1912 నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. కాల్ సెంటర్ కు వచ్చిన సమస్యను విద్యుత్ అధికారులు వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు సబ్ స్టేషన్ ల పరిధిలో కమిటీలు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు విద్యుత్ శాఖ జీవనాడి లాంటిదని తెలిపారు. సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇంధన శాఖ సీఎం డి నాఓం రి జ్వీ, ఎఉూఖఆఅఐ సిఎండి ముషారాఫ్ అలీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు శ్రీహరి, వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుల్ల రాజేష్, పర్ణిక రెడ్డి, మెగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో 10.30 వివాదం..

హైదరాబాద్, హైదరాబాద్ పోలీసులు తీసుకున్న ఓ నిర్ణయం వివాదానికి దారితీసింది. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి కోపం తెప్పించింది. నో ఫ్రెండ్లీ పోలీసింగ్.. ఓన్లీ లాఠీఛార్జ్ అంటూ పోలీసులు చేసిన అనౌన్స్‌మెంట్‌పై రచ్చ రాజుకుంది. రాత్రి వేళల్లో జరుగుతున్న నేరాల అదుపు కోసం పోలీసులు తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగా మారింది. పాతబస్తీలో పోలీసులు చేస్తోన్న ఈ అనౌన్స్‌మెంట్‌పై ఒక రేంజ్‌లో మండిపడ్డారు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ.ఖాకీల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ఇదే అనౌన్స్‌మెంట్‌ను జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో చేయగలరా అంటూ ప్రశ్నించారు. అందరికీ ఒకే రూల్ వర్తిస్తుందనే సంగతి పోలీసులు గుర్తుంచుకోవాలంటూ ఘాటుగా రియాక్ట్ అయ్యారు. అసలిది మెట్రో సిటీనా.. లేక పల్లెటూరా అన్నట్టుగా ప్రశ్నల వర్షం కురిపించారు. మెట్రో నగరాల్లో రాత్రిపూట కూడా షాపులు తెరిచే ఉంటాయి. హైదరాబాద్‌లో మాత్రం ఎందుకు తెరిచి ఉంచకూడదో చెప్పాలంటూ సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా నిలదీశారు అసదుద్దీన్. అయితే, అసదుద్దీన్ ఒవైసీపై పోస్ట్‌పై స్పందించారు హైదరాబాద్ నగర పోలీస్ విభాగం. పాతబస్తీలో రాత్రి 11 గంటలకే షాపులు మూసివేయిస్తున్నారన్న వార్తలను ఖండించింది. అసదుద్దీన్‌కు కౌంటర్ ఇస్తూనే.. ప్రస్తుతమున్న నిబంధనలనే అమలు చేస్తున్నామంటూ వివరణ ఇచ్చారు పోలీస్ ఉన్నతాధికారులు. తామేమీ కొత్త రూల్స్ ఏమీ తీసుకురాలేదని సౌత్‌జోన్ డీసీపీ స్నేహ మెహ్రా చెప్పారు. ఎప్పుడు వ్యాపార సముదాయాలు ఓపెన్ చేయాలో, మూసివేయాలో పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని తెలిపారు. అనేక సార్లు యాజమాన్యాలను హెచ్చరించాం, పోలీసులకు సహకరించకపోతే సహకరించే విధంగా చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరికలు జారీ చేశారు డీసీపీ స్నేహ మెహ్రా. అయితే పోలీస్ శాఖ వార్నింగ్ పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలపై హైదరాబాద్ పోలీసులు స్పందించారు. నగరంలో దుకాణాలన్ని రాత్రి పదిన్నర లేదా 11 గంటలకే మూసేయాలంటూ వస్తున్న వార్తలను పోలీసులు ఖండించారు. ఆ వార్తలు పూర్తిగా అబద్ధమంటూ.. హైదరాబాద్ పోలీసులు తమ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. దుకాణాలు, సంస్థలు తెరిచే, మూసేసే సమయాలుప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారమే కొనసాగు తాయని. ఇది అందరూ గమనించాలని హైదరాబాద్ పోలీసులు తెలిపారు.

# సేమ్...సీన్... పార్టీలు మార్పు అంతే

హైదరాబాద్, తెలంగాణలో బొటాబోటీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థిరంగా ఉండేందుకు చేరికలను ప్రోత్సహిస్తోంది. ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో విపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటోంది. దీంతో తాము బలపడతామని, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను బలహీనపరుస్తున్నామని హస్తం నేతలు భావిస్తున్నారు. కానీ, ఈ విషయంలో గతంలో కేసీఆర్ చేసిన తప్పే ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇబ్బందులను కోరి తెచ్చుకుంటున్నామని మర్చిపోతున్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడం ద్వారా వారిపై ఎన్నికల్లో పోటీచేసి ఓడి పోయినవారిపై ప్రభావం పడుతోంది. ఎమ్మెల్యేల చేరికతో వారి అనుచరులు కూడా అధికార పార్టీలోకి వస్తారు. దీంతో గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి పనిచేసిన వారే ఇప్పుడు జై కాంగ్రెస్ అనాల్సిన పరిస్థితి. ఇదే సమయంలో మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్నవారికి, కొత్తగా పార్టీలోకి చేరిన వారి మధ్య పోటీ నెలకొంటుంది. నామినేటెడ్ పదవుల కోసం పోటీ పడతారు. ఇది పాత కొత్త నేతల మధ్య వైరానికి దారితీయడం ఖాయంఅధికార పార్టీలో చేరుతున్నవారు.. చేర్చుకుంటున్నవారు ఇద్దరూ నైతికతకు తిలోదకాలు ఇస్తున్నారు. రాజకీయాల్లో ఇప్పుడు ఆ పదానికే స్థానం లేదు. ఈ నేపథ్యంలో కొత్తగా చేరినవారితో ప్రభుత్వం స్థిర పడొచ్చు. కానీ, పార్టీ పరంగా మాత్రం ఇబ్బందులు తప్పవు. ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో ప్రభుత్వం పడిపోతుంది.. కూలుస్తాం అన్న నేతలు కూడా ఇప్పుడు అధికార పార్టీలో చేరుతున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు తప్ప బీఆర్ఎస్‌లో ఎవరూ మిగలరని కాంగ్రెస్ పార్టీనేతలు గొప్పగా చెబుతున్నారు. గతంలో ప్రభుత్వాన్ని కూలుస్తామన్నందుకు ప్రతీకారం తీర్చుకుంటున్నట్లుగా చేరికలను కాంగ్రెస్ ప్రోత్సహిస్తోంది. కానీ, కేసీఆర్ అనుచరులను చేర్చుకోవడం ద్వారా ముప్పు తెచ్చుకుంటున్నామన్న విషయం మర్చిపోతున్నారు.చేరికలను కాంగ్రెస్ గొప్పగా అనుకుంటోంది. కానీ అది కాంగ్రెస్ గొప్ప కాదు.. అధికారం గొప్ప అన్న విషయం విస్మరిస్తోంది. కాంగ్రెస్ విపక్షంలో ఉన్నప్పుడు ఒక్కరు కూడా చేరలేదు. ఇప్పుడు చేరుతున్నారంటే అది అధికారం గొప్పదనమే. ఇప్పుడు చేరిన వారు, చేరుతున్న వారు కూడా అధికారం అనుభవించడానికే. ఎన్నికల సమయంలో టికెట్ ఇస్తేనే పార్టీలో ఉంటారు. లేదంటే మళ్లీ వారు కేసీఆర్ పంచనో.. ఇంకో పార్టీలో కేరడం ఖాయం. ఇలాంటి చేరికతలో బీఆర్ఎస్ ఇప్పుడు బాగా నష్టపోవచ్చు.. కానీ రేపు కాంగ్రెస్‌కు కూడా ఇదే పరిస్థితి రావొచ్చు.

# డిప్యూటీ సీఎం ఇలాకాలో మిర్చి మోసం

ఖమ్మం, మీ మిర్చి పంటను మార్కెట్ కు తీసుకెళ్లే పని లేకుండా నేనే కొంటానని భరోసా ఇచ్చాడు.. పంట అప్పగించిన తరవాత 15 రోజుల గడువులోగా మీ డబ్బులను పువ్వుల్లో పెట్టి చేతికిస్తానని నమ్మకం కలిగించాడు. సుమారు వెయ్యి క్వింటాళ్ల మిర్చిని ఆ రైతుల నుంచి కొనుగోలు చేశాడు.గుంటూరు మిర్చి యార్డుకు తరలించి ఎంచక్కా సొమ్ము చేసుకున్నాడు. లక్షో, రెండు లక్షల్లో కాదండోయ్.! ఏకంగా రూ. 2.20 కోట్లను జేబులో వేసుకున్నాడు. 15 రోజుల గడువు తర్వాత రైతులు అడిగితే రేపు.. మాపు అంటూ మూడు నెలలుగా కాలం గడుపుతూ వస్తున్నాడు. వారి నుంచి ఒత్తిడి పెరిగే సరికి ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో సహా ఉడాయించాడు.ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు నియోజకవర్గంలో చోటు చేసుకున్న ఉదంతం ఇది. రూ. 2.20 కోట్ల విలువ చేసే పంటను ఆ మోసకారి చేతుల్లో పోసి చివరికి మోసపోయామని గ్రహించిన ఆ కౌలు రైతులు చివరికి పోలీసులను ఆశ్రయించారు. ఆరుగాలం నెత్తురు చెమటగా మార్చి పండించిన తమ పంటకు రావాల్సిన సొమ్మును ఇప్పించి తమకు న్యాయం చేయాలని మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎదుట ఆ కౌలు రైతులు మూకుమ్మడిగా మొర పెట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.మొలుగుమాడు గ్రామానికి చెందిన ఖరీదు కృష్ణారావు అనే వ్యాపారి గడిచిన నాలుగేళ్లుగా మిర్చి వ్యాపారం చేస్తున్నాడు. దీంతో అక్కడి కౌలు రైతులు తమ పంటను మార్కెట్ లో అమ్ముకోకుండా ఆ వ్యాపారికే అమ్మేవారు. ఎప్పటిలాగే ఈ ఏడాది పంటను కూడా అతనికే అమ్మారు. అయితే డబ్బులు చెల్లించేందుకు 15 రోజుల గడువు విధించిన ఆ వ్యాపారి మూడు నెలలు గడిచినా ఇవ్వలేదు.దీంతో తరచూ అతని ఇంటికి వెళ్లి అడుగుతున్న రైతులు ఆయన తండ్రి పుల్లారావు చేత మాటలు పడాల్సి వచ్చేది. చివరికి "ఏం పీక్కుంటారో పీక్కోండి.." అంటూ దుర్భాషలు సైతం పలికారు.

ఆ ఊరి పెద్ద మనుషులతో చెప్పించినా వారిపైన కూడా అమర్యాదగా, అసభ్యంగా విరుచుకుపడేవారు. తాజాగా ఒకరి తర్వాత ఒకరు ఇల్లు విడిచి కృష్ణా జిల్లాలోని తమ బంధువుల ఇంటికి చెక్కేసి ఇంటికి తాళం వేశారు.ఇంటికి తాళం వేసి ఉండటాన్ని చూసి నిర్ఘాంతపోయిన రైతులు చేసేదేమీ లేక పోలీసులను ఆశ్రయించారు. ములుగుమాడుతో పాటు తక్కెళ్లపాడు, సకినవీడు గ్రామాల్లో మొత్తం 70 మంది రైతులను ముంచిన ఆ వ్యాపారి రూ.2.20 కోట్లతో ఉడాయించాడు.డెబ్బై మంది కౌలు రైతులను మోసం చేసి రూ.2.20 కోట్ల పెద్ద ఎత్తున సొమ్ముతో వ్యాపారి ఊరు వదిలి పారిపోయిన ఉదంతం పోలీసులకు సవాలుగా మారింది. ఏకంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సొంత నియోజక వర్గంలో ఈ భారీ మోసం చోటు చేసుకోవడం విస్తుగొలుపుతోంది. ఆరుగాలం శ్రమించి, రెక్కలు ముక్కలు చేసుకున్న కౌలు రైతులను మోసగించి భారీ మోసానికి పాల్పడి రాష్ట్రం వదిలి వెళ్లిపోయిన వ్యాపారి కృష్ణారావును పోలీసులు రప్పించి రైతులకు న్యాయం చేస్తారా..? లేక తాత్సారం చేస్తారా..? అన్న అంశం ఇప్పుడు చర్చకు కారణమైంది.

# బల్కంపేట ఆలయంలో బోనాల ఏర్పాట్లపై సమీక్ష

హైదరాబాద్: బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో ఆషాఢ మాసం బోనాల నేపథ్యంలో అమ్మవారి కళ్యాణోత్సవ ఏర్పాట్లపై హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ,కమిషనర్ హన్మంతరావు , సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ కోటా నిలిమా, స్థానిక కార్పొరేటర్ సరళ, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంత్ ,పోలీస్, విద్యుత్ , వాటర్ వర్క్స్,ఆర్ అండ్ బి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. బోనాల సందర్భంగా అమ్మవారి కళ్యాణ ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు, భక్తులకు ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన చర్యలు, గతంలో జరిగిన ఇబ్బందులు పునరావృతం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష జరిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా ఇప్పటికే పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. నగరంలో బోనాల కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. బల్కంపేట దేవాలయంలో అమ్మవారి కళ్యాణం ఉత్సవాలకు రాబోయే నెల రోజుల పాటు ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండడానికి అధికారులతో సమీక్షా సమావేశం జరుగుతుంది. ప్రభుత్వం బోనాల ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గత సంవత్సరం బోనాలకు 15 కోట్లు నిధులు ఇస్తే దేవాదాయ శాఖ మంత్రి చొరవతో ఈసారి 20 కోట్లు కేటాయించారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో పోలీసులు, విద్యుత్,వాటర్ వర్క్స ఇతర డిపార్ట్మెంట్ ల వారీగా సమీక్ష జరుపుకుంటున్నామని అన్నారు.

# లీసెస్టర్ కౌంటీ క్లబ్‌తో అజింక్య రహానే ఒప్పందం




లీసెస్టర్: టీమిండియా మాజీ కెప్టెన్ అజింక్య రహానే.. ఇంగ్లీష్ కౌంటీలో లీసెస్టర్‌షైర్‌కు ఆడనున్నాడు. ఆ జట్టుతో అతను ఒప్పందం కుదుర్చుకున్నాడు.ప్రస్తుత సీజన్ రెండో అర్ధభాగంలో అతను జట్టుతో కలవనున్నాడు. కౌంటీ చాంపియన్‌షిప్‌లో చివరి అయిదు మ్యాచ్‌ల్లో రహానే ఆడనున్నట్లు క్లబ్ ప్రకటించింది. కౌంటీ వన్డే కప్‌లోనూ రహానే ఆడనున్నాడు. వియాన్ ముల్డర్ స్థానంలో 36 ఏళ్ల రహానే జతకలవనున్నాడు. రహానే అన్ని ఫార్మాట్లలో కలిసి ఇప్పటి వరకు 26 వేల పరుగులు చేశాడు. రహానే తన కెరీర్‌లో 51 సెంచరీలు బాదాడు. 265 అతని టాప్ స్కోర్. ఇండియా తరపున టెస్టుల్లో 8 వేల పరుగలు చేశాడు. దాంట్లో 15 సెంచరీలు ఉన్నాయి. కివీస్‌పై అత్యధికంగా 188 చేశాడు.లీసెస్టర్ క్లబ్‌తో జలకలవడం సంతోషంగా ఉందని, క్లాడ్ హెండర్సన్, ఆల్ఫోన్సో థామస్‌తో మంచి సంబంధాలు కుదిరాయని, ఈ సమ్మర్‌లో క్లబ్ తరపున ఆడేందుకు ఆసక్తిగా ఉందని రహానే తన స్టేట్మెంట్‌లో తెలిపారు. జూలైలో లీసెస్టర్ జట్టుతో రహానే కలవనున్నాడు. జూలై 24వ తేదీన వన్డే కప్‌లో ఆడుతాడు.

# శ్రీలంక హెడ్‌కోచ్ పదవికి క్రిస్ సిల్వవుడ్ గుడ్‌బై..! వెల్లడించిన క్రికెట్ బోర్డు..



శ్రీలంక క్రికెట్ జట్టు హెడ్ కోచ్ పదవికి క్రిస్ సిల్వర్‌వుడ్ రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో పదవి నుంచి తప్పుకున్నట్లు లంక క్రికెట్ బోర్డు గురువారం వెల్లడించింది.అయితే, టీ20 వరల్డ్ కప్‌లో శ్రీలంక జట్టు చెత్త ప్రదర్శనతో కనీసం సూపర్-8 దశకు చేరుకోలేకపోయింది. లీగ్ దశలోనే ఇంటిబాటపట్టింది. ఇప్పటికే కన్సల్టెంట్ కోచ్‌గా ఉన్న మహేలా జయవర్ధనే సైతం తన పదవి నుంచి వైదొలిగాడు. ఈ క్రమంలో క్రిస్ సిల్వర్‌వుడ్ సైతం హెడ్‌కోచ్ పదవికి రాజీనామా గమనార్హం. 'అంతర్జాతీయ కోచ్‌గా ఉండడం అంటే.. చాలాకాలం పాటు సొంతవారికి దూరంగా ఉండాలి. కుటుంబంతో చర్చించాక భారమైన హృదయంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నాను. స్వదేశానికి తిరిగి వెళ్లాల్సిన సమయం వచ్చిందని భావిస్తున్నాను.శ్రీలంక క్రికెట్‌లో భాగం కావడం నాకు నిజమైన గౌరవం. నేను ఇక్కడ ఎన్నో మధురమైన జ్ఞాపకాలను కూడగట్టుకున్నాను' అని సిల్వర్‌వుడ్ పేర్కొనట్లుగా బోర్డు ఒక ప్రకటనలో పేర్కొంది. సిల్వర్ వుడ్ 2022 ఏప్రిల్‌లో శ్రీలంక జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన హయాంలో లంక జట్టు అదే ఏడాది జరిగిన ఆసియాకప్‌లో విజయం సాధించింది. ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగిన వన్డే ద్వైపాక్షిక సిరీస్‌లోనూ గెలుపొందింది. 2023 ఆసియా కప్‌లో రన్నరప్‌గా నిలిచింది. ఆరు నెలల్లో జరిగిన వన్డే ప్రపంచకప్, టీ20 వరల్డ్ కప్‌లో లంక జట్టు చెత్త ప్రదర్శనతో లీగ్ దశ నుంచే నిష్క్రమించింది. అలాగే, వచ్చే ఏడాది పాక్‌లో జరిగే ఐసీసీ చాంఫియన్స్ ట్రోఫీకి సైతం అర్హత సాధించలేకపోయింది. ఈ క్రమంలో హెడ్‌కోచ్ సిల్వర్‌వుడ్‌తో పాటు కన్సల్టెంట్‌గా ఉన్న జయవర్ధనే సైతం తమ పదవుల నుంచి తప్పుకున్నారు.

# భారత్-ఇంగ్లండ్ సెమీస్.. ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్!



టీ20 వరల్డ్‌కప్-2024లో రెండో సెమీఫైనల్‌కు రంగం సిద్దమైంది. గయానా వేదికగా సెకెండ్ సెమీఫైనల్లో భారత్-ఇంగ్లండ్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి ఫైనల్లో అడుగుపెట్టాలని ఇరు జట్లు భావిస్తున్నాయి.

అయితే ఈ సెమీస్ పోరుకు వర్షం ముప్పు పొంచి ఉంది. ఈ మ్యాచ్ స్థానిక కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10:00 గంటలకు( భారత కాలమానం ప్రకారం రాత్రి 8:00 గంటలకు) ప్రారంభం కానుంది. ప్రస్తుతం గయానాలో భారీ వర్షం కురుస్తోంది.

బుధవారం రాత్రి కూడా ఉరుముల, మెరుపులతో కూడిన వర్షం కురిసినట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. దీంతో గ్రౌండ్ స్టాఫ్ మైదానం మొత్తం కవర్లతో కప్పి ఉంచారు. ప్రస్తుత పరిస్థితులను చూస్తే మ్యాచ్‌కు వర్షం కచ్చితంగా అంతరాయం కలిగించే ఛాన్స్ ఉంది. కాగా తొలి సెమీఫైనల్‌కు రిజర్వ్ డే ఉంది. కానీ భారత్, ఇంగ్లండ్ రెండో సెమీఫైనల్‌కు రిజర్వ్ డే లేదు. ఈ మ్యాచ్ ఉదయం జరగనుండటంతో నిర్ణీత సమయం కటాఫ్ లేకుండా పొడిగింపు మాత్రం ఉంటుంది. ఒకవేళ ఈ మ్యాచ్ రద్దు అయితే సూపర్-8 దశలో టాపర్‌గా నిలిచిన భారత్ ఫైనల్‌కు చేరుతోంది. ఇక ఇప్పటికే దక్షిణాఫ్రికా ఫైనల్ బెర్త్‌ను ఖారారు చేసుకుంది.

# ఇంగ్లాండ్‌పై ప్రతీకారానికి భారత్ రెడీ..

టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా అసలు సిసలు పోరుకు సిద్ధమైంది. ఇప్పటివరకు అజేయంగా నిలిచిన భారత్..

సెమీ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌తో తలపడనుంది. ఇప్పటికే అఫ్గానిస్థానిన్‌ను ఓడించి సౌతాఫ్రికా ఫైనల్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు సఫారీతో తలపడనుంది. 2022లో ఇంగ్లాండ్ చేతిలో సెమీస్‌లోనే భారత్ ఓడిపోయింది. ఇప్పడు ఈ మ్యాచ్‌కు రివేంజ్ తీర్చుకోవాలని కసితో ఉంది. కెప్టెన్ రోహిత్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉండడం, సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే, హార్థిక్ పాండ్యా మంచి టచ్‌లో ఉండడంతో బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా మారింది. బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్, బుమ్రా, కుల్దీప్ యాదవ్ ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తున్నారు. టీమిండియా వరల్డ్ కప్ విజయాల్లో బౌలర్లదే కీలక పాత్ర. ఈ మ్యాచ్‌లోనూ అదే జోరు కంటిన్యూ చేస్తే విజయం ఈజీ అవుతుంది. విండీస్ గయానాలోని గయానా నేషనల్ స్టేడియంలో నేడు రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభంకానుంది.

హెడ్ టు హెడ్ రికార్డులు ఇలా..

==గ ఆడిన మ్యాచ్‌లు: 23

== గ భారత్ విజయాలు: 12

==గ ఇంగ్లాండ్ విజయాలు: 11

పిచ్ రిపోర్ట్ ఇలా..

గయానా నేషనల్ స్టేడియం పిచ్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది. ఇక్కడ మొదటి ఇన్నింగ్స్ యావరేజ్ స్కోరు 128 పరుగులుగా ఉంది. ఆట సాగుతున్న కొద్దీ బంతి నెమ్మదిగా ఉంటుంది. ఈ మైదానంలో స్పిన్నర్లు ఆధిపత్యం చెలాయిస్తారు. అయితే మ్యాచ్ ప్రారభంలో పేసర్లు ప్రభావం చూపిస్తారు. అయితే మ్యాచ్‌కు మధ్య వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉంది. మ్యాచ్‌కు అదనపు 250 నిమిషాల కేటాయించారు. రిజర్వ్ డే లేదు. వర్షం కారణంగా మ్యాచ్ పూర్తిగా రద్దయితే.. సూపర్-8లో టాప్‌లో నిలిచిన భారత్ నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది.

IND vs ENG Playting 11 (అంచనా)..

భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్. ఇంగ్లాండ్: ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్ (కెప్టెన్, వికెట్ కీపర్), జానీ బెయిర్‌స్టో, హ్యారీ బ్రూక్, మొయిన్ అలీ, లియామ్ లివింగ్‌స్టోన్, సామ్ కర్రాన్, క్రిస్ జోర్డాన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, రీస్ టోప్లీ,

# తొలిసారి ఫైనల్‌కు సఫారీలు.. ఆఫ్ఘాన్లను ఆటాడుకున్న దక్షిణాఫ్రికా బౌలర్లు




ట్రినిడాడ్: ఐసీసీ టోర్నీల్లో తొలిసారిగా దక్షిణాఫ్రికా ఫైనల్‌కు చేరింది. టీ20 వరల్డ్‌కప్‌లో సంచలనాలతో అదరగొడుతున్న ఆఫ్ఘానిస్థాన్‌ను సెమీస్‌లో సఫారీలు మట్టికరిపించారు.

దక్షిణాఫ్రికా బౌలర్ల ధాటికి వర్ వన్‌సైడ్ అన్నట్లుగా సాగింది. సఫారీ బౌలర్లు జాన్సెన్, షంసీ పదునైన బంతులకు కాబూలీలు 56 రన్స్‌కే చాపచుట్టేశారు. తొలి ఓవర్ నుంచే వికెట్ల వేట ప్రారంభించిన దక్షిణాఫ్రికా బౌలర్లు.. ఆఫ్ఘాన్లను 11 ఓవర్లలోనే ఆలౌట్ చేశారు. దీంతో టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే అతితక్కువ స్కోర్ చేసిన జట్టుగా ఆఫ్ఘానిస్థాన్ నిలిచిపోయింది. సఫారీల ఆల్‌రౌండ్ ప్రదర్శణతో ఆఫ్ఘాన్లు ఏ దశలో పోటీ ఇవ్వలేకపోయారు. మార్కో జాన్సెన్, తబ్రేజ్ షంసీ మూడేసి వికెట్లు తీయగా, కగిసో రబాడా 2, అన్రిచ్ నోకియా 2 చొప్పున వికెట్లు పడగొట్టారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు రంగంలోకి దిగిన దక్షిణిఫ్రికా.. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ డికాక్‌ను (5) ఫారుఖీ పెవీలియన్‌కు పంపించాడు. అయితే తర్వాత వచ్చిన మార్క్‌రమ్‌తో కలిసి రీజా హెండిక్స్ ఆడుతూపాడుతు జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇరువురు 23 రన్స్, 29 పరుగుల చొప్పున చేయడంతో 8.5 ఓవర్లలోనే మ్యాచ్ ముగిసింది. దీంతో తొలిసారిగా టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు సౌత్‌ఆఫ్రికా అడుగుపెట్టింది.

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘాన్.. 11.5 ఓవర్లలో కేవలం 56 రన్స్‌కే ఆలౌటైంది. టోర్నీ ఆరంభం నుంచి అసాధారణ ప్రతిభ కనబరిన కాబూలీలు కీలక మ్యాచ్‌లో చేతులెత్తేశారు. అజ్మతుల్లా (10) మినహా మిగిలిన బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొడుతూ ఆఫ్ఘాన్‌ను కుప్పకూల్చారు. వచ్చినవారు వచ్చినట్లే వెనుతిరుగుతున్నప్పటికీ బమర్జాయ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో నోకియా బౌలింగ్‌లో స్టబ్స్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. కెప్టెన్ రషీద్ ఖాన్ (8) కూడా ఆకట్టుకోలేకపోయాడు. రెహ్మానుల్లా, మహ్మద్ నబీ, నూర్ అహ్మద్ డకౌట్ అయ్యారు. కాగా, మరో సెమీస్‌లో భారత్, ఇంగ్లండ్ తలపడనున్నాయి.

# సంచలనం.. టీ20 వరల్డ్‌కప్ తర్వాత ఆ ఇద్దరు గుడ్‌బై?





టీ20 వరల్డ్‌కప్ టోర్నీ ముగిసిన తర్వాత భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ , స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలకనున్నారా?

గత కొంతకాలం నుంచి ఈ విషయంపై రకరకాల చర్చలు కొనసాగుతున్నాయి కానీ, పూర్తి క్లారిటీ మాత్రం రావట్లేదు. ఇలాంటి తరుణంలో.. భారత మాజీ క్రికెటర్ వసీమ్ జాఫర్ (%ఝుంఅఎ ఝుటటవతీ%) సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ మెగా టోర్నీ తర్వాత ఆ ఇద్దరు టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉందని బాంబ్ పేల్చాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో జాఫర్ మాట్లాడుతూ.. "టీ20 వరల్డ్‌కప్ ముగిసిన తర్వాత ఈ పొట్టి ఫార్మాట్‌కు రోహిత్, కోహ్లీ రిటైర్‌మెంట్ ప్రకటిస్తారని నేను అనుకుంటున్నా. ఇది వారి స్వీయనిర్ణయం కావొచ్చు లేదా సెలెక్టర్లు వారిని తొలగించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఐపీఎల్‌లో వాళ్లిద్దరు కొనసాగవచ్చు కానీ.. అంతర్జాతీయ టీ20ల్లో మాత్రం వారిని చూడటం ఇదే చివరిసారి కావొచ్చు" అని చెప్పుకొచ్చాడు. ఇదే సమయంలో.. కోహ్లీ కచ్చితంగా వంద అంతర్జాతీయ సెంచరీలు నమోదు చేస్తాడన్న ఆశాభావం వ్యక్తం చేశాడు. అతనికి ఇంకా చాలా సమయం ఉందని, ఇప్పటికీ ఎంతో ఫిట్‌గా ఉన్నాడని, అతను వంద సెంచరీల మార్క్ అందుకోవాలని ఆశిస్తున్నానని పేర్కొన్నాడు.

ఇదిలావుండగా.. టీ20 వరల్డ్‌కప్ ముగిసిన తర్వాత భారత జట్టు జింబాబ్వేతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడబోతోంది. అయితే.. ఈ సిరీస్‌కి సీనియర్ ఆటగాళ్లను దూరం పెట్టారు. రోహిత్, కోహ్లీ, పాండ్యా, సూర్య, జడేజా, బుమ్రాలకు విశ్రాంతి ఇచ్చారు. రీసెంట్‌గానే.. ఈ సిరీస్‌కు గాను యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టుని బీసీసీఐ ప్రకటించింది. ఈ జట్టుకి నాయకత్వం వహించే బాధ్యతలను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించింది. ఐపీఎల్ మంచి ప్రదర్శన కనబర్చిన రియాన్, అభిషేక్, నితీశ్ రెడ్డిలకు ఈ జట్టులో ఛాన్స్ దక్కింది. అయితే.. గాయం కారణంగా నితీశ్ తప్పుకున్నాడని, అతని స్థానంలో శివమ్ దూబెని ఎంపిక చేశారని వార్తలు వస్తున్నాయి.

# అప్పుడు కెమెరా తనవైపే ఉందని కోహ్లీకి తెలియదు: మాజీ క్రికెటర్లు



ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచకప్ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే ఒక సెమీస్ ముగియగా.. రెండో సెమీస్‌లో భారత్-ఇంగ్లాండ్ జట్లు తలపడేందుకు సిద్ధమవుతున్నాయి.

అయితే, సూపర్-8లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో రిషభ్ పంత్ రివర్స్ స్వీప్ ఆడి క్యాచ్ ఔట్‌గా పెవిలియన్‌కు చేరాడు. ఆ సమయంలో విరాట్ కోహ్లీ-రోహిత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంభాషించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. డగౌట్‌కు వచ్చిన పంత్‌తో ఇదే విషయంపై కోహ్లీ చర్చించిన దృశ్యాలు నెట్టింట హల్‌చల్ చేశాయి. దీనిపై భారత మాజీ క్రికెటర్ పీయూశ్ చావ్లా కీలక వ్యాఖ్యలు చేశాడు.

"ఇప్పుడు ఫర్వాలేదు. పెద్ద మ్యాచుల్లో పునరావృతమైతే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. వరుసగా రెండుసార్లు ఇదే తప్పిదం చేయకూడదు. రోహిత్-విరాట్ మాట్లాడుకుంటూ కనిపించారు. రిషభ్ పంత్ (%=అంష్టుఎష్ట్ర ్ఘుత్%) సత్తా ఏంటో వారికి తెలుసు. ఇలా అనవసరంగా వికెట్‌ను సమర్పించడం వారిని నిరాశకు గురి చేసింది" అని భారత మాజీ ఆటగాడు పీయూశ్ చావ్లా వ్యాఖ్యానించాడు. కామెంటేటర్లు దీప్‌దాస్ గుప్తా, సంజయ్ మంజ్రేకర్ కూడా ఆ మ్యాచ్ సమయంలో ఇలానే స్పందించారు. "రోహిత్‌తో విరాట్ మాట్లాడుతున్న దృశ్యాలను మనం చూశాం. రిషభ్ చాలా బాగా ఆడాడు. కానీ, అవసరమైన సమయంలో ఇలాంటి షాట్‌తో పెవిలియన్‌కు చేరాడు. అదే అతడిని నిరుత్సాహానికి గురి చేసింది" అని దీప్‌దాస్ తెలిపాడు.

"రిషభ్ పంత్ ఔటైనప్పుడు విరాట్ రియాక్షన్‌ను గమనించారా? ఆ సమయంలో కెమెరా తనవైపు ఉందని కోహ్లీ అనుకోలేదు. పంత్ అలాంటి క్యాచ్ ఇచ్చిన వెంటనే స్పందించి తన మొహానికి టవల్ అడ్డు పెట్టుకున్నాడు. సగటు క్రికెట్ అభిమాని ఎలా స్పందిస్తాడో.. కోహ్లీ కూడా అలాంటి రియాక్షనే ఇచ్చాడు" అని మంజ్రేకర్ వెల్లడించాడు.

# ఈ ఆహార పదార్థాల్లో 50 కంటే తక్కువ కేలరీలు..

ప్రస్తుతం చాలామంది ఉద్యోగాలు, వ్యాపారాలు అంటూ ఎవరి పనుల్లో వారు బిజీగా మారిపోతున్నారు. ఈ క్రమంలో ఆరోగ్యం గురించి అస్సలు పట్టించుకోవట్లేదు. ఎక్కువ సమయం కూర్చొనే ఉండటం, ఫిజికల్ వర్క్ చేయాల్సిన అవసరం లేకపోవడంతో చాలామంది ఈజీగా బరువు పెరుగుతున్నారు. అయితే ఓవర్ వెయిట్ అనేక ఇతర అనారోగ్యాలకు కారణం అవుతుంది. బీపీ, షుగర్, ఇతర లైఫ్‌స్టైల్ వ్యాధులకు ఊబకాయం కూడా ఒక కారణం. అందుకే ప్రతి ఒక్కరూ వెయిట్ మేనేజ్‌మెంట్‌పై ఫోకస్ పెట్టాలి. రోజులో ఎక్కువ సమయం కూర్చొని పని చేసేవారు తక్కువ క్యాలరీలు ఉండే ఆహారాలు తినాలి. కొన్ని రకాల పండ్లు, కూరగాయల్లో క్యాలరీలు తక్కువగా.. ప్రోటీన్లు, విటమిన్లు, ఇతర పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని డైట్‌లో చేర్చుకుంటే బరువు పెరిగే రిస్క్ తగ్గుతుంది. ముఖ్యంగా కొన్ని ఫుడ్స్‌లో 50 కంటే ఎక్కువ క్యాలరీలు ఉంటాయి. డైట్‌లో ఇవి యాడ్ చేసుకుంటే వేగంగా, ఆరోగ్యంగా బరువు తగ్గవచ్చు. హెల్తీ వెయిట్ మేనేజ్‌మెంట్ కోసం డైట్‌లో యాడ్ చేసుకోవాల్సిన, 50 కంటే తక్కువ క్యాలరీలు ఉన్న ఆహారాలు ఏవో 'జాగరణ్ ఇంగ్లీష్' పోర్టల్‌కు తెలిపారు సర్టిఫైడ్ న్యూట్రిషనిస్ట్, న్యూట్రిజెనోమిక్ అడ్వైజర్ దిశా సేథి. అవేంటో చూద్దాం.

## దోసకాయ

దోసకాయల్లో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. క్యాలరీలు చాలా తక్కువ మొత్తంలో ఉంటాయి. డైటరీ ఫైబర్, ఇతర ముఖ్యమైన పోషకాలు దీని నుంచి లభిస్తాయి. ఈ కాంబినేషన్‌తో దోసయాలు బరువును అదుపులో ఉంచగలవు. ఈ వెజిటబుల్‌తో కూరలు వండుకొని తిన్నా, సలాడ్స్‌లో యాడ్ చేసుకున్నా.. బాడీ డిటాక్సిఫై అవుతుంది. శరీరం ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంటుంది.

## పుట్టగొడుగులు

పుట్టగొడుగుల్లో ప్రోటీన్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది, క్యాలరీలు లిమిటెడ్‌గా ఉంటాయి. వీటిలో సెలీనియం, విటమిన్ డి, విటమిన్ బి6 ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన ముఖ్యమైన న్యూట్రియెంట్స్. సెలీనియం మన శరీరంలో సెల్ డ్యామేజ్‌కు చెక్ పెడుతుంది. విటమిన్ డి కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. విటమిన్ %దీ%6 మన శరీరంలో ఎర్ర రక్త కణాలను వృద్ధి చేస్తుంది. పుట్టగొడుగుల్లో ఉండే ఈ పోషకాలన్నీ ఇమ్యూనిటీ సిస్టమ్‌కు బూస్టింగ్ ఇస్తాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**